
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
www.janamsakshi.org
శుక్రవారం
18 సెప్టెంబర్ 2026
పేజీలు : 8



Follow :



# ఖమ్మంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు


## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం



**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 17(జనంసాక్షి)** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గురువారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు స్థానిక పోలీస్ పేరేడ్ గ్రౌండ్స్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటి సీఎం మాట్లాడుతూ, సెప్టెంబర్ 17న భారతదేశంలో అంతర్భాగంగా మారి ప్రజాస్వామ్య పాలనలోకి అడుగుపెట్టిన తెలంగాణ 1,000 రోజుల ప్రజా పాలనలో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. ప్రజాస్వామిక స్వేచ్ఛ కోసం ఉద్యమించిన యోధుల వెలకట్టలేని త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం పూర్తి చేసుకున్న పాలనలో పేదలు, రైతులు, మహిళలు, యువత, విద్యార్థుల సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యతనిచ్చామని డిప్యూటీ సీఎం తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రూ. 500 కే గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో మహిళలు ఉచిత ఆర్టీసీ ప్రయాణాల ద్వారా రూ. 343.44 కోట్లు ఆదా చేసుకున్నారని వివరించారు. రైతు భరోసా ద్వారా ఖమ్మం జిల్లాలోని 3,41,913 మంది రైతులకు రూ. 427.96 కోట్లు అందించామని, పంట రుణమాఫీ కింద 1,31,760 మంది రైతులకు రూ. 912.61 కోట్ల రుణభారం నుంచి విముక్తి కల్పించామని తెలిపారు. గృహజ్యోతి కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే 2.49 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. 2030 నాటికి 20,000 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యమే లక్ష్యంగా తెలంగాణను హరిత ఇంధన రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.

వార్తా లోపలి పేజీలో

## సర్పంచ్ ఎన్నికలకు లక్షలు.. గ్రామ భద్రతకు మాత్రం వెనుకడుగు!




వార్తా లోపలి పేజీలో

## ప్రజా పాలనతోనే ప్రజా సంక్షేమం సాధ్యం

○ ఐటీడీఏ పీవో బి. రాహుల్ .. ○ ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం..




**భద్రాచలం సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** ప్రజల అభిప్రాయాలు, ఆకాంక్షలు, సమస్యలను గుర్తించి వాటికి సత్వర పరిష్కారాలు చూపుతూ సమాజాన్ని సమానత్వం, న్యాయం, అభివృద్ధి దిశగా నడిపించడమే ప్రజా పాలన ముఖ్య ఉద్దేశమని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం భద్రాచలంలోని ఐటీడీఏ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ యూనిట్

మిగతా 15లో

## గుప్త నిధుల కోసం తవ్వకాలు




**పెన్ పహాడ్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :** గుప్త నిధుల కోసం రాత్రివేళ రహస్యంగా తవ్వకాలు చేపడుతున్న పది మందిని గ్రామస్తులు పట్టుకున్న ఘటన మండల పరిధిలోనీ రాజుపేట గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై బాలు నాయక్ తెలిపిన వివరాల ప్రకారం సెప్టెంబర్ 16 రాత్రి సమయంలో మండల పరిధిలోని రాజుపేట గ్రామంలోని పురాతన మసీదు ప్రాంతంలో కొందరు వ్యక్తులు గుప్త నిధుల కోసం తవ్వకాలు చేస్తుండగా గ్రామస్తులు గమనించి వారిని పట్టుకున్నట్లూ తెలిపారు. ఈ ఘటనలో దొంగరి మదన్, షేక్ సైదా, సయ్యద్ అమీర్ అలీ, షేక్ రహమాన్ రఫీ, షేక్ అహ్మద్, షేక్ మొహమ్మద్ రఫీ, షేక్ మైనుద్దీన్, మొహమ్మద్ సుల్తాన్ మియా, మొహమ్మద్ యాసిర్, పల్లపు మీనయ్య తదితర పది మందిని గ్రామస్తులు పట్టుకుని పోలీసులకు అప్పగించినట్లు అదేవిధంగా సయ్యద్ అక్బర్, కోమరరాజు నరసింహ, రూపాని వెంకన్నలు అక్కడి నుంచి పరారైనట్లు తెలిపారు. తవ్వకాలకు ఉపయోగించిన గడ్డపార, పారతో పాటు ఒక కారు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై జిపిఓ పెరుమాళ్ల పిచ్చమ్మ ఫిర్యాదు చేయగా, ఎస్ఐ బాలు నాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వార్తా లోపలి పేజీలో

## మొరంపల్లి బంజర వంతెనకు ముప్పు!



- ○ గుంతలు.. బయటకొచ్చిన ఇనుప రాడ్లు..
- ○ నిత్యం ప్రమాదాల భయం..తక్షణం మరమ్మతులు చేపట్టాలి..
- ○ సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, డీవైఎఫ్ఐ డిమాండ్..

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి)** కొత్తగూడెం?భద్రాచలం ప్రధాన రహదారిపై మొరంపల్లి బంజర వద్ద సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువపై నిర్మించిన వంతెన ప్రమాదకరంగా మారింది. వంతెనపై ఏర్పడిన భారీ గుంతల తోపాటు ఇనుప రాడ్లు బయటకు తేలడంతో నిత్యం ప్రయాణించే వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి మరమ్మతులు చేపట్టి ప్రమాదాలను నివారించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కే. బ్రహ్మచారి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కాలంగి హరికృష్ణ తదితరులు డిమాండ్ చేశారు. వంతెనను నాయకులు పరిశీలించి పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. వంతెనపై గుంతలు ఏర్పడి ఇనుప రాడ్లు బయటకు రావడంతో రాత్రివేళల్లో ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోందని తెలిపారు. బయటకు తేలిన రాడ్లు వాహనాల టైర్లకు తగిలి ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ

వార్తా లోపలి పేజీలో

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని స్మరించుకుందాం

○నిజాం నవాబును గద్దె దింపింది కమ్యూనిస్టులే..

○తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి..

**సంస్థాన్ నారాయణపురం. సెప్టెంబర్ 17. (జనంసాక్షి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుల పోరాటస్ఫూర్తితో స్మరించుకొని ప్రజా సమస్యలపై ఉద్యమించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగొని గాలయ్య సిపిఐ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో నారాయణపురం మండల కేంద్రంలో సాయుధ పోరాట అమరవీరుల స్థూపానికి శ్రద్ధాంజలి ఘటించి అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడుతూ భూమి కోసం ,భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం బాంచన్ నీ కాల్మొక్త అనే వారిని బందుకులను పట్టించి యుద్ధ రంగంలో దింపిన శక్తి ఆనాటి పోరాట వీరులకు ఉన్నదని వారి త్యాగాల ఫలితమే ఈనాడు తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని ఆయన అన్నారు. బిజెపి నాయకులు తెలంగాణ సాయుధ పోరాటానికి మేమే వారసులమని నిస్సిగ్గుగా చెప్పుకుంటున్నారని ఏనాడు కూడా వాళ్ల పార్టీ నాయకులు ఈ పోరాటంలో పాల్గొన్న దాఖలాలు లేవు వారు హిందూ ,ముస్లింల కొట్లాటగా చిత్రీకరించి చరిత్రను వక్రీకరించడానికి ప్రయత్నం చేస్తున్నారని దానిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు . సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూ నిస్టులేనని పదివేల గ్రామా లను విముక్తి చేసి లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనత కమ్యూ నిస్టులకే దక్కిందని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ యొక్క చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చి నేటి తరం విద్యార్థులకు యువకులకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అధికారికంగా సెప్టెంబర్ 17 ను అధికారికంగా జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు సుర్వి నరసింహ, వీరమల్ల యాదయ్య, మహ్మదాబాద్ సర్పంచ్ ముత్యాల అంజయ్య, కోతులాపురం సర్పంచ్ కురిమిద్ద వినోద, నారాయణపురం ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు పులమోని శంకర్ , దుబ్బాక సంజీవ, జనగాం శంకరయ్య , పందుల యాదగిరి , ఏ ఐ వై ఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు కొండూరి రవితేజ, కే వినోద్, కొండూరి వంశీ, ఎర్రోళ్ల లింగయ్య, పల్లె గోపాల్ రెడ్డి, సింగపంగ రమేష జనగాం అంజయ్య, గుండు నరసింహ బద్దుల పెంటయ్య , ఐత రాజు కిరణ్ , పబ్బు మారయ్య తదితరులు పాల్గొన్నారు.



## సంస్థాన్ లో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

**సంస్థాన్ నారాయణపురం సెప్టెంబర్ 17.( జనం సాక్షి):** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరై జాతీయ జెండా ఆవిష్కరించి,అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవానికి చారిత్రక ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. తెలంగాణ స్వేచ్ఛ కోసం పోరాడిన వీరుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్, వార్డు సభ్యులు సూరపల్లి వెంకటేష్, పందుల యాదగిరి గౌడ్, బల్గూరి శివ పట్నం బాలకృష్ణ, నేనావత్ రఘునాయక్, సింగం బిక్షపతి, కట్ల వనజ భాస్కరాచారి, నీళ్ల అనిత శంకర్, సింగపంగా ప్రశాంతి రమేష్, మహమ్మద్ అలీమా యూసుఫ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బద్దుల మురళి, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు చిలువేరు శంకర్, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలువేరు పాల అంజయ్య, ఉప్పల రాజయ్య, కారోబార్ పున్నం యాదగిరి, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గునిగంటి రాజు గౌడ్, రిపోర్టర్లు సంగిశెట్టి ధనంజి, సింగం కృష్ణ, గ్రామపంచాయతీ సిబ్బంది ముత్యాల చంద్రకాంత్, వడ్డేపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ

**చింతపల్లి, సెప్టెంబర్ 17 (జనంసాక్షి)**

చింతపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను తహసీల్దార్ విజయలక్ష్మి ఆవిష్కరించారు. అనంతరం జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. ప్రజాపాలన దినోత్సవ ప్రాధాన్యతను వివరిస్తూ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పరిపాలనా సేవలు పారదర్శకంగా, వేగంగా అందించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు..ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ హర్షద్, ఆర్ ఐ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## చేనేత అభివృద్ధికి మల్లేషం సేవలు

**ఆత్మకూర్ (ఎం) జనంసాక్షి**

పల్లెర్ల గ్రామంలోని మిత్రమ చేనేత సహకార సంఘ భవనంలో అధ్యక్షుడు పొడుగు వెంకటేశం అధ్యక్షతన జరిగిన సమావేశంలో డైరెక్టర్ గుర్రం మల్లేషం ను చెక్ పవర్ సభ్యుడిగా పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మల్లేషం మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. చేనేత సంఘ అభివృద్ధి, కళాకారుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానన్నారు.



## అభివృద్ధి పనులపై అధికారుల సమీక్ష

**వలిగొండ, సెప్టెంబర్ 17 (జనంసాక్షి)**

గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా 45 రోజుల కార్యాచరణపై వలిగొండ మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ప్రత్యేక అధికారి కె.ఎం.వి. జగన్నాధరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీడీవో జి. జలంధర్ రెడ్డి, ఎంపీవో వై. ప్రేమలత, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు. గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మౌలిక వసతులు, ప్రజా సమస్యలు, శాఖల సమన్వయంపై చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.



# పెద్దవూర మండల అభివృద్ధిపై సమీక్ష

○తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు

○ఎల్నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి: ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**పెద్దవూర సెప్టెంబర్ 17 (జనంసాక్షి)**

పెద్దవూర మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం రోజున 45 రోజుల కొకసారి నిర్వహించే మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి పిఏసిఎస్ చైర్మన్ గుంటుక వెంకట్ రెడ్డి మరియు మండల స్పెషల్ ఆఫీసర్ సతీష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని పలు శాఖల ప్రగతి, వివిధ పెండింగ్ అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పలు కీలక అంశాలపై చర్చించి, దిశానిర్దేశం చేశారు: ఎల్నినో ప్రభావం ఑ ముందస్తు చర్యలు: రాబోయే కాలంలో ఎల్నినో ప్రభావం వలన ఎదురయ్యే అత్యవసర పరిస్థితులను తట్టుకోవడానికి అన్ని శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలని, ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. భూగర్భ జలాలు ఑ జలసిరి పనులు: భూగర్భ జలమట్టాన్ని పెంచడానికి 'జలసిరి' పనులను వేగవంతం చేయాలని, వాటి ఆవశ్యకతను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని స్పష్టం చేశారు.వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక, తాగునీటి సరఫరాపై అధికారులకు సూచనలు మండలంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, వేసవిని దృష్టిలో ఉంచుకుని పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశించారు.





**వికసిత్ గ్రామపంచాయతీ :**

వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికల పురోగతిని సమీక్షిస్తూ, గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రణాళికలు అమలు చేయాలని కోరారు.ఇతర ప్రజా సమస్యలు: మండలంలో విద్యుత్ సరఫరా, ఇందిరమ్మ గృహాల నిర్మాణం మరియు ఇతర సంక్షేమ పథకాల అమల్లో వేగం పెంచాలని అధికారులను కోరారు.ఈ సమీక్షా సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల గౌరవ సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది మరియు వివిధ గ్రామాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేరేడుచర్లలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**నేరేడుచర్ల సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**

పట్టణంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సురిగి సైదులు, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కొణతం చిన వెంకట్ రెడ్డి,పోలీస్ స్టేషన్లో ఎస్ఐ గోపాల్ రెడ్డి,మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సూపరిటెంట్ రామకృష్ణ,మార్కెట్ కమిటీ కార్యాలయంలో కార్యదర్శి సన్నీ,వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి జావిద్, తదితర ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రజాస్వామ్య విలువలను స్మరించుకుంటూ, అమరవీరుల త్యాగాలను గుర్తుచేసుకొని వారికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమాలలో అధికారులు, ప్రజా ప్రతినిధులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**చింతపల్లి, సెప్టెంబర్ 17(జనంసాక్షి)**

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని చింతపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. బీజేపీ మండల అధ్యక్షులు సముద్రాల నగేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా తెలంగాణ విమోచన దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు.

తెలంగాణ ప్రాంతం నిజాం పాలన నుంచి విముక్తి పొందిన సందర్భంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. దేశ సమైక్యత, సార్వభౌమత్వం, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివర్ల రమేష్, బీజేపీ సీనియర్ నాయకులు కుకుడపు రామకృష్ణ, బీజేపీ ప్రధాన కార్యదర్శి వెన్నం శేఖర్, వార్డ్ మెంబర్ లు నల్ల సైదులు, సోమరాజు ప్రదీప్, బూత్ అధ్యక్షులు గజ్జె అభినవ్, నాళ్ళ శివకుమార్, బొడ్డు మహేష్, పున్న భీమేష్, కుందేళ్ళ చెన్నయ్య, కోడిదాల శ్రీను, కడారి కృష్ణ, మహేష్, శ్రీకాంత్ లక్ష్మణ్, పాల్గొన్నారు.

## పోషకాహారం.. ఆరోగ్యానికి సహకారం



**చింతపల్లి, సెప్టెంబర్ 17(జనంసాక్షి)**

చింతపల్లి మండలంలోని వర్కాల గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదల మెరుగుపడుతుందని అంగన్‌వాడీ సిబ్బంది తెలిపారు. పోషకాహార లోపాన్ని నివారించడంతో పాటు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పుణ్యాలు, శారద, వజ్రమ్మ, జ్యోతి, చిన్నారులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### సీనియర్ సిటిజన్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**నేరేడుచర్ల సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ నేరేడుచర్ల మండలం సమావేశాన్ని గురువారం జిల్లా అధ్యక్షుడు గుడుగుంట్ల విద్యాసాగర్ ఆధ్వర్యంలో నిర్వహించి మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, గౌరవ అధ్యక్షుడిగా రాచకొండ శ్రీనివాసరావు, అధ్యక్షుడిగా గజ్జల కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా గజవెల్లి వెంకటేశ్వర్లు, తడకమళ్ళ పరమేశం, ప్రధాన కార్యదర్శిగా భువనగిరి అంజయ్య, సహాయ కార్యదర్శిగా నీలా రామ్మూర్తి, కోశాధికారిగా గుండా సత్యనారాయణ లను, ఎన్నుకున్నారు, ఎన్నిక అనంతరం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మద్ది ఉపేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు స్వామి బుచ్చయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి రామయ్య, గుండా బిక్షపతి, సీనియర్ సిటిజన్లు గోళ్ళ సుధాకర్, రాచకొండ శ్రీనివాసరావు, కందిబండ శ్రీనివాసరావు, గుంటూరు శీను, ఉప్పల పుల్లయ్య, ఊటుకూరు నటరాజ్, చెరుకు రాము తదితరులు పాల్గొన్నారు.

## విమోచన దినోత్సవం సందర్భంగా పంచాయతీ సిబ్బందికి సన్మానం



**ఆత్మకూరు (ఎం) జనంసాక్షి :** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బంది కూరెళ్ల కిష్టయ్య, మేడే యాదయ్య, కలవాల లక్ష్మయ్య, రాగటి శ్రీను, మామిడి లక్ష్మయ్యలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి, సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధిలో సిబ్బంది సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, కార్యదర్శి అంబోజు శేఖర్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వనమైసమ్మ ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే బాలు నాయక్..

**చింతపల్లి, సెప్టెంబర్ 17 (జనంసాక్షి)**



చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గేట్ సమీపంలోని శ్రీ వనమైసమ్మ దేవాలయ ప్రాంగణంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గురువారం మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆలయ పరిసరాలను పచ్చదనంతో నింపేందుకు మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడటంతో పాటు భవిష్యత్ తరాలకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రజా పాలనతోనే ప్రజల సమస్యలకు పరిష్కారం సర్పంచ్ నల్ల సుమిత

**చింతపల్లి, సెప్టెంబర్ 17(జనంసాక్షి)**



చింతపల్లి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నల్ల సుమిత రఘుమారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17, 1948న నిజాం పాలన నుంచి తెలంగాణ విముక్తి పొందిందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం సంతోషకరమన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం గ్రామ సభ నిర్వహించి స్థానిక సమస్యలపై చర్చించారు. వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. అనంతరం గ్రామ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నల్ల రఘుమారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్యగౌడ్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, జీపీఓ భాస్కర్, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు...



## మోడీ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

### జమ్మి చెట్టు నాటిన బీజేపీ నేత తుమ్మల మురళీధర్ రెడ్డి

**ఆత్మకూరు (ఎం) సెప్టెంబర్ (17) జనంసాక్షి**

ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆత్మకూరు లో ని సాయిబాబా ఆలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తుమ్మల మురళీధర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోడీ పేరు మీద అర్చన చేయించి ఆలయ ప్రాంగణంలో జమ్మి చెట్టును నాటారు. దేశ అభివృద్ధి, పేదల సంక్షేమం, జాతీయ భద్రతకు మోడీ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గుజ్జ సోమనర్సయ్య, బొబ్బల ఇంద్రారెడ్డి, గజరాజు కాశీనాథ్, దయ్యాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో తెలంగాణ విమోచన దినోత్సవం

**ఆత్మకూరు (ఎం) జనంసాక్షి :**



తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆత్మకూరు మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తుమ్మల మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో గుజ్జ సోమనర్సయ్య, బొబ్బల ఇంద్రారెడ్డి, దయ్యాల కుమారస్వామి, గోరుపల్లి మల్లారెడ్డి, కోరే లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా పాలనతోనే అభివృద్ధి: రాయిపల్లి సర్పంచ్ అంజయ్య



**ఆత్మకూరు (ఎం) జనంసాక్షి :**

ప్రజా పాలన?ప్రజా విజయోత్సవాల్లో భాగంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ఇంద్రాల అంజయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం వెయ్యి రోజుల్లో రైతు రుణమాఫీ, రైతు భరోసా, 24 గంటల ఉచిత విద్యుత్‌తో పాటు ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ ప్రజలకు సుపరిపాలన అందిస్తోందన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లెర్ల క్లస్టర్‌లో సహజ వ్యవసాయంపై సమీక్ష

**ఆత్మకూరు (ఎం) జనంసాక్షి :**

మండలంలోని పల్లెర్ల గ్రామంలో నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ (ఔఓఔఈ) కార్యక్రమాల పురోగతిని జిల్లా కోఆర్డినేటర్ విక్రమ్ సమీక్షించారు. ప్రకృతి వ్యవసాయం, అఖీఖల పనితీరు, రైతులకు కల్పిస్తున్న అవగాహనపై పరిశీలించారు. సహజ వ్యవసాయ పద్ధతులపై రైతులకు మరింత అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ ఎం.అశోక్ కుమార్, రైతులు జంగ రవి, మేడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎన్విజన్ ప్రాపర్టీస్ 'స్థిర టెక్ సిటీ' ప్రథమ వార్షికోత్సవం

○నేటి సరైన పెట్టుబడి రేపటి మీ తరాలకు బంగారు భవిష్యత్తు..

○నమ్మకానికి కేరాఫ్ అడ్రస్ ఎన్విజన్ ప్రాపర్టీస్

○అద్భుతమైన వసతులు ఊహించని లాభాలు

**ఖమ్మం, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**
వ్యాపారం అంటే నమ్మకం భూమి మీద పెట్టుబడి వ్యక్తికి తరగని ఆస్తిగా నిలుస్తోందని ఎన్విజిన్ ప్రాపర్టీస్ సీఎండీ కొత్త శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఖమ్మం ఎన్టీఆర్ సర్కిల్లో ఉన్న కార్యాలయంలో సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కొత్త శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి, భారీ కేక్ కట్ చేసి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచిన ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ 'ఎన్విజన్ ప్రాపర్టీస్' ఆధ్వర్యంలో.. ప్రతిష్టాత్మక మెగా ప్రాజెక్ట్ 'స్థిర టెక్ సిటీ' ప్రథమ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగాయి.. ఈ సందర్భంగా సీఎండీ కొత్త శ్రీనివాసరావు మాట్లాడుతూ.. "స్థిర టెక్ సిటీ కేవలం ఒక వెంచర్ మాత్రమే కాదు.. వందలాది కుటుంబాల సొంతింటి కలలను, భవిష్యత్తు పెట్టుబడులను నిజం చేసే ఒక సువర్ణ అవకాశం. కేవలం ఏడాది కాలంలోనే ఎంతోమంది కస్టమర్ల నమ్మకాన్ని గెలుచుకుని, వారి జీవితాల్లో వెలుగులు నింపడం మాకెంతో గర్వంగా ఉంది. మమ్మల్ని ఆదరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు" అని ఆనందం వ్యక్తం చేశారు. కస్టమర్ల నమ్మకమే మా బలం అత్యాధునిక వసతులు, ప్రైమ్ లొకేషన్, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అభివృద్ధి చేసిన ఈ వెంచర్.. భవిష్యత్తులో భారీగా లాభాలను తెచ్చిపెట్టే అద్భుతమైన ఇన్వెస్ట్‌మెంట్ అని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ వార్షికోత్సవ శుభసందర్భంగా సరికొత్త కస్టమర్ల కోసం ప్రత్యేక రాయితీలు, సులభమైన వాయిదా పద్ధతులు లోన్ సౌకర్యాలతో మధ్యతరగతి కుటుంబాలకు అనుగుణంగా ఓపెన్ ప్లాట్స్ చేయడం జరిగింది. ఈ వెంచర్ లో కమర్షియల్ ప్రాజెక్టులు మీ భూమి విలువని మరింతగా పెంచేలా ఉంటుంది. కష్టపడి సంపాదించిన రూపాయి సరైన చోట పెట్టుబడి పెడితే మీ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేసినట్లే ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, సురక్షితమైన భవిష్యత్తుకు ఇప్పుడే పునాది వేసుకోవాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమాలు, సంగీత విభావరి సరదా నృత్యాలు చేస్తూ అందరినీ ఎంతగానో అలరించాయి. వచ్చిన అతిథులకు డైరెక్టర్లు, మేనేజర్లు, మార్కెటింగ్ అసోసియేట్స్ కు సంస్థ






తరపున ఘనంగా సన్మానం చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని వినూత్న ప్రాజెక్టులతో కస్టమర్ల ముందుకు వస్తామని, రియల్ ఎస్టేట్ రంగంలో ఎన్విజన్ ప్రాపర్టీస్ నమ్మకానికి మారుపేరుగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సంబరాల్లో సంస్థ డైరెక్టర్లు, మేనేజర్లు, మార్కెటింగ్ అసోసియేట్స్ పెద్ద సంఖ్యలో కస్టమర్లు తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని, ఈ విజయానందాన్ని పంచుకున్నారు.



## వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలి ఎమ్మెల్యే బత్తుల

**జనంసాక్షి,మిర్యాలగూడ:**
గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణం లో భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు పట్టణం లోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన శ్రీ సిద్ధి వినాయక విగ్రహాలను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు స్వయంగా ప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి, ఆధ్యాత్మికతతో పాటు సోదరభావం, ఐక్యతను చాటేలా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.



## ముష్టిపల్లి హైస్కూల్లో జెండా ఆవిష్కరణ

**నాంపల్లి, సెప్టెంబర్ 17 (జన సాక్షి)**
నాంపల్లి మండలంలోని ముష్టిపల్లి హైస్కూల్లో ప్రజా పాలన, తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి నిర్వహించారు. గురువారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన అంతమైన రోజే తెలంగాణ విమోచన దినోత్సవం అని అన్నారు భారతదేశ మొట్టమొదటి హోం శాఖ మాత్యులు సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో ఆపరేషన్ పోలో ద్వారా 1948 సెప్టెంబర్ 17న ఏడవనిజం మీరు ఉస్మాన్ ఖాన్ పాలన అంత మందిన రోజు అని అన్నారు. కార్యక్రమంలో ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ శ్రీధర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కృపాచారి, రాజేశ్వరి, బాసాని వీరయ్య, బి దామోదర చారి, విష్ణు నారాయణ, వెంకన్న, మహిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు.

## సాయుధ పోరాట యోధుడికి నివాళి

**ఆత్మకూరు (ఎం)సెప్టెంబర్ (17) జనంసాక్షి**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా కూరెళ్ల గ్రామంలో సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ కంచర్ల సంజీవరెడ్డి స్థూపానికి సీపీఐ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సంజీవరెడ్డి పోరాడారని తెలిపారు. ఈ సందర్భంగా సాయుధ పోరాట యోధుడు బత్తిని యాదగిరి, సంజీవరెడ్డి సతీమణి సుమతమ్మను సన్మానించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు మారుపాక వెంకటేష్, ఎండీ నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు నిర్వహించిన బీఆర్ఎస్

**నల్లగొండ ప్రతినిధి, సెప్టెంబర్ 17,(జనంసాక్షి):**
జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలకు జాతీయ సమైక్యత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు, చిరుమర్తి లింగయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. 1948 సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజని, ఆ రోజున హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమై దేశ సమైక్యతలో భాగమైందని పేర్కొన్నారు. ఈ చారిత్రక పరిణామానికి దారితీసిన ప్రజా ఉద్యమాలు, పోరాటాలు, త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. కుల, మత, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా ప్రజలంతా సోదరభావంతో కలిసిమెలిసి ఉండటమే జాతీయ సమైక్యతకు నిజమైన ప్రతీక అని పేర్కొన్నారు. తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17కు ఉన్న ప్రాధాన్యతను భావితరాలకు తెలియజేస్తూ ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జాతీయ సమైక్యతను కాపాడుతూ తెలంగాణ ప్రజల ఐక్యతను మరింత బలోపేతం చేసుకుని రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం సమష్టిగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్వో మాలే శరణ్య రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్ట మల్లికార్జున రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బక్క పిచ్చయ్య, అభిమన్యు శ్రీనివాస్, కంచనపల్లి రవీందర్ రావు, నగర పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కనగల్, తిప్పర్తి, నల్లగొండ మండలాల పార్టీ అధ్యక్షులు, అయితగోని యాదయ్య, పల్‌రెడ్డి రవీందర్ రెడ్డి, దేప వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీలు ఎస్కే కరీం పాషా, బొజ్జ వెంకటయ్య, కార్పొరేటర్లు మారగోని భవాని గణేష్, పెరిక యాదయ్య, పేర్ల మల్లీశ్వరి అశోక్, రత్నగిరి తారకమ్మ శ్రీనివాస్, కుందూరు దీపికా ప్రవీణ్ రెడ్డి, బాణావత్ దీప్లా, దొడ్డి రమేష్, గోపగోని స్వాతి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. మాజీ కౌన్సిలర్లు రావుల శ్రీనివాస్ రెడ్డి, మెరుగు గోపి, జమాల్ ఖాద్రి, పిన్నపు రెడ్డి మధుసూదన్ రెడ్డి, అల్లి వేణు, తవిటి కృష్ణ, కందుల లక్ష్మయ్య, బడుపుల శంకర్, కన్నారావు, మామిడి పద్మ, కోంద్ర స్వరూప, కొప్పోలు విమలమ్మ, నర్రా నిర్మల, కంచర్ల విజయ, చందు వంశీ, వజ్జే శ్రీనివాస్, కంకణాల వెంకట్ రెడ్డి, మోదుగు రాజవర్ధన్ రెడ్డి, నజీర్ తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల త్యాగం మరువలేనిది

**సూర్యాపేట (జనంసాక్షి):**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 78వ వార్షికోత్సవంలో భాగంగా బుధవారం చామల అశోక్ కుమార్ ఇంటి వద్ద బొమ్మిడి లక్ష్మీనారాయణ, ఖమ్మంపాటి అంతయ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు చామల లచ్చయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చామల అశోక్ కుమార్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, పేదల హక్కుల కోసం, నైజాం రాచరిక వ్యవస్థ నిర్మూలన కోసం, గ్రామీణ భూస్వామ్య దొరల దౌర్జన్యాల అంతం కోసం జరిగిన మహత్తర సాయుధ రైతాంగ పోరాటంలో చామల లచ్చయ్య పోరాట పటిమ మరువలేనిదని అన్నారు. హైదరాబాద్ రాష్ట్రం ఇండియన్ యూనియన్ లో విలీనమై సెప్టెంబర్ 17 నాటికి 78 సంవత్సరాలు పూర్తవుతున్నాయని అన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదుల నుండి మనకు స్వాతంత్ర్యం లభించిన ఏడాది తర్వాత హైదరాబాద్ రాష్ట్ర ప్రజలు నైజాం రాచరిక నిరంకుశ పాలన నుండి విముక్తి పొందారని గుర్తు చేశారు. దంతాల రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ అనంతుల మల్లేశ్వరి, చివ్వెంల మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాము, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, నీలా శ్రీనివాస్, సముద్రాల మనోహర్, అయినాల సుధాకర్, దంతాల పద్మ రేఖ, ఎడెల్లి శ్రీకాంత్, ఎండి పాషా,గాలి కృష్ణ,సివిల్ సప్లై నాయకులు వెంకన్న,శంకర్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## 6వ బెటాలియన్‌లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్17 (జనంసాక్షి): తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని 6వ బెటాలియన్ చాతకొండ నందు ఘనంగా గురువారం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెటాలియన్ కమాండెంట్ పి.సి.వి. రమణ ముఖ్య అతిథిగా హాజరై పోలీసు సిబ్బంది చే గౌరవ వందనం స్వీకరించిన అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కమాండెంట్ శ్రీ పి.సి.వి. రమణ మాట్లాడుతూ, సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో అత్యంత ప్రాధాన్యత కలిగిన రోజని పేర్కొన్నారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడంతో ప్రజాస్వామ్య పాలనకు నూతన అధ్యాయం ప్రారంభమైందన్నారు. తెలంగాణ ప్రజల స్వేచ్ఛ, ఆత్మగౌరవం కోసం జరిగిన పోరాటంలో అనేక మంది చేసిన త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేసే ప్రక్రియలో 1948లో చేపట్టిన 'ఆపరేషన్ పోలో' చారిత్రకంగా కీలక ఘట్టంగా నిలిచిందని కమాండెంట్ తెలిపారు. ఈ పరిణామాల అనంతరం హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం అయిందని, సెప్టెంబర్ 17 ప్రజాస్వామ్య పాలనకు మార్గం సుగమమైన చారిత్రక దినంగా నిలిచిందన్నారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తి, ప్రజల హక్కులు మరియు బాధ్యతలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆయన సూచించారు. పోలీసు సిబ్బంది రాజ్యాంగబద్ధమైన విధులను నిబద్ధతతో నిర్వర్తిస్తూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బెటాలియన్ సిబ్బంది తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా విధులు నిర్వహించేందుకు తమ నిబద్ధతను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అదనపు కమాండెంట్ యస్ . శ్రీధర్ రాజా ,అసిస్టెంట్ కమాండెంట్ లు బి.మరియదాసు ఏ.వి రమణయ్య ,ఏ.ఓ సత్యవతి, ఆర్. ఐ లు జె. లెనిన్ బాబు , సి. హెచ్.వి. శ్రీనివాసరెడ్డి , జి.వి రామారావు , బి. జానయ్య ఆర్. ఎస్.ఐ లు ,బెటాలియన్ మినిస్టీరియల్ స్టాఫ్ ,బెటాలియన్ యూనిట్ హాస్పిటల్ స్టాఫ్ మరియు బెటాలియన్ పోలీసు సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## ఖమ్మంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



సీతారామ ఎత్తిపోతల పథకం, పాలేరు లింక్ కాలువ, మున్నేరు-పాలేరు లింక్ కాలువ, జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వేగవంతం చేశామని తెలిపారు. ఖమ్మం నగరాన్ని వరదల నుంచి రక్షించేందుకు రూ. 525.36 కోట్లతో వరద రక్షణ గోడ నిర్మిస్తున్నామన్నారు. జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, ఇంజినీరింగ్, నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీని బలోపేతం చేస్తూ ఆసుపత్రులలో అత్యాధునిక వైద్య వసతులను కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లాలో తొలి దశలో 16,597 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి రూ. 491.8 కోట్ల ఆర్థిక సాయం అందించామన్నారు. అలాగే పేదలకు ప్రతి నెలా ఉచిత సన్నబియ్యం సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. టీ-ఐపాస్, పీఎమ్ఈజీపీ ద్వారా రూ. 577 కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించి యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రతి కుటుంబ సంక్షేమం, ప్రతి ప్రాంత సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వేడుకల్లో భాగంగా పీఎంశ్రీ జెడ్పీహెచ్ ఎస్, పందిళ్లపల్లి విద్యార్థినులు ప్రదర్శించిన ప్రజాపాలన పాట, ఎంజెపీటీబిసి, డబ్ల్యూఆర్జేసి, లంకపల్లి, దానవాయిగూడెం విద్యార్థినులు ప్రదర్శించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ పాట, టీజీఎస్డబ్ల్యూఆర్ఎస్, జేసి టేకులపల్లి విద్యార్థులు ప్రదర్శించిన పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న గానమా పాటపై నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. తెలంగాణ అమరవీరులు జర్పుల సురేష్, మీనా వేణు, వెంపడి రామకృష్ణ, ఎస్కే. మహమూద్ పాషా, యన్నందుల వేణుగోపాల్ ల కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించారు. అనంతరం వ్యవసాయ, ఉద్యానవన, డిఆర్డీఎ, సంక్షేమం, వైద్య ఆరోగ్య, అటవీ, విద్యా, ఎస్సీ/ఎస్టీ/బిసి/మైనారిటీ సంక్షేమం, విద్యుత్, సైబర్ నేరాలు, టిజి ఆర్టీసీ, పౌరసరఫరాలు, మోడల్ స్కూల్స్ శాఖలచే ఏర్పాటుచేసిన స్టాల్లను డిప్యూటీ సిఎం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి రాంమూర్తి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## అడవిలో చెట్ల నరికివేతపై సీపీఎం ఆగ్రహం

- 15 ఎకరాల భూమి కబ్జాకు యత్నం

- అధికారుల నిర్లక్ష్యమని ఆరోపణ

బూర్గంపహాడ్ సెప్టెంబరు 17 (జనంసాక్షి) మణుగూరు క్రాస్‌రోడ్డు-మొండికుంట జాతీయ రహదారి సమీపంలోని అటవీ ప్రాంతంలో సుమారు 15 ఎకరాల భూమిని కబ్జా చేసేందుకు పెద్ద ఎత్తున చెట్లను నరికివేశారని సీపీఎం బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు ఆరోపించారు. గురువారం పార్టీ నాయకులతో కలిసి ఆయన ప్రాంతాన్ని పరిశీలించారు. అనుమతులు లేకుండా ఇంత భారీగా చెట్ల నరికివేత జరిగినా అటవీ అధికారులు ఎందుకు పట్టించు కోలేదని ప్రశ్నించారు. నరికివేతకు పాల్పడిన వారిని గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే అటవీ శాఖ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుంటక కృష్ణ, ఎస్‌కే అబిద్, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో డ్రైనేజ్ కాలువలో పడి వ్యక్తి మృతి



కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్17 (జనం సాక్షి) : మద్యం మత్తులో డ్రైనేజీ కాలువలో పడి ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన విషాద సంఘటన పాల్వంచ పట్టణంలో గురువారం చోటుచేసుకుంది. బాధితుడి తండ్రి తెలిపిన వివరాల ప్రకారం. పాల్వంచ బాపూజీ నగర్‌కు చెందిన నడిమింటి దాలి నాయుడు (37) అనే వ్యక్తికి 14 ఏళ్ల క్రితం లక్ష్మితో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు (కుమార్తె చైత్ర శ్రీ - 13, కుమారుడు నిఖిల్ - 12) ఉన్నారు. భార్య విజయవాడలో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తుండగా, గత మూడేళ్లుగా దంపతుల మధ్య మనస్పర్థలు రావడంతో దాలి నాయుడు పాల్వంచలోని తన తల్లిదండ్రుల వద్దే ఉంటున్నాడు. ఈ క్రమంలో మద్యానికి బానిసయ్యాడు. ఈ నెల 16న మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో బయటకు వెళ్లిన దాలి నాయుడు రాత్రి అయినా ఇంటికి తిరిగి రాలేదు. మరుసటి రోజు (సెప్టెంబర్ 17) ఉదయం నెహ్రూ నగర్‌లోని గెలాక్సీ అపార్ట్‌మెంట్ పక్కన ఉన్న డ్రైనేజీ కాలువలో దాలి నాయుడు బోర్లా పడిపోయి ఉన్నట్లు తెలిసింది. కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా, అప్పటికే అతను ఊపిరాడక మృతి చెందాడు. ?మద్యం మత్తులో ప్రమాదవశాత్తు డ్రైనేజీలో పడిపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని తెలిసింది. మృతుడి తండ్రి సింహాద్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాల్వంచ టౌన్ ఎస్ఐ టీ నాగరాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పాఠశాలల్లో తడి, పొడి చెత్త వర్గీకరణపై అవగాహన పెంచాలి

ం'స్వచ్ఛతా హీ సేవా'లో జిల్లా పంచాయతీ అధికారి బి. అనూ

ంగురుకుల పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛతపై చైతన్యం



భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 17, (జనం సాక్షి): పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, వ్యర్థాలను మూలస్థాయిలోనే వేరు చేయడం ద్వారా సుస్థిర పర్యావరణాన్ని సాధించవచ్చని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పంచాయతీ అధికారి బి. అనూష పేర్కొన్నారు. 'స్వచ్ఛతా హీ సేవా?2026' కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు గురువారం పాల్వంచ మండలం లక్ష్మీదేవిపల్లి(రా) గ్రామ పంచాయతీ పరిధిలోని గురుకుల పాఠశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డిపిఓ మాట్లాడుతూ.. కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఎస్‌డబ్ల్యూఎం రూల్స్ 2026 ప్రకారం 'నాలుగు రకాల వ్యర్థాల వేరు వేరు సేకరణ' (4-చిజీఎ నావణితీవణజీబితినీని) పద్ధతులపై సమగ్ర వివరాలు అందించారు. ఇళ్లు, పాఠశాల ప్రాంగణాల్లో చెత్తను ప్రాథమిక స్థాయిలోనే వేరు చేసి వేయడం వల్ల వ్యర్థాల వహన సులువవుతుందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిశుభ్రమైన వాతావరణం రోగాల నివారణకు తోడ్పడతాయని, విద్యార్థులు తమ ఇళ్లలోనూ, పరిసరాల్లోనూ చుట్టుపక్కల వారిని చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి(రా) గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులు, పాల్వంచ ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శి, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అనుబంధ సంఘాల నిర్మాణం పూర్తి చేయాలి: ఎమ్మార్పీఎస్



బూర్గంపహాడ్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రం మార్కెట్ యార్డులో ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల ఇన్‌చార్జి రావులపల్లి ఈశ్వరయ్య మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశానికి జిల్లా ఇన్‌చార్జి ములకలపల్లి రవి మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రవి మాదిగ మాట్లాడుతూ.. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు అనుబంధ సంఘాల నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. సెప్టెంబర్ 7న జరిగే మండల కమిటీల జాతీయ సమావేశానికి తెల్లచొక్కా, నల్ల ప్యాంటు డ్రెస్‌కోడ్‌తో అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 2న మద్యపాన నిషేధంపై రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు మహిళా నాయకులు తెలిపారు. సమావేశంలో పలువురు జిల్లా, మండల నాయకులు, యువజన, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## పాల్వంచ త్రివేణి పాఠశాలలో ఘనంగా వన మహోత్సవం..

కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్17 (జనం సాక్షి): స్థానిక పట్టణంలోని దమ్మపేట సెంటర్‌లో గల త్రివేణి పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా గురువారం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం లక్ష్యంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఎనిమిదవసారి భద్రాద్రి రామన్న సన్నిధి నుండి తిరుపతి వెంకన్న సన్నిధి వరకు మహా పాదయాత్రను సంకల్పించి, లోకకళ్యాణార్థం నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఈ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాల డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సి.ఇ.ఓ. కాట్రగడ్డ మురళీకృష్ణ, పాల్వంచ త్రివేణి పాఠశాల ప్రిన్సిపల్ ఈ. రామ్మూర్తి,కిడ్స్ ఇన్‌చార్జి కవిత, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చెట్ల ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణలో వాటి పాత్ర, భవిష్యత్ తరాలకు వాటి అవసరాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు, పరిసర ప్రాంత ప్రజలకు మొక్కల ప్రాధాన్యతను తెలియజేయాలని సూచించారు. "ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి, దానిని సంరక్షిద్దాం. భవిష్యత్ తరాలకు పచ్చని ప్రకృతిని అందిద్దాం" అని కార్యక్రమంలో పాల్గొన్న వారు పిలుపునిచ్చారు.



## సబ్ కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం




**భద్రాచలం సెప్టెంబర్ 17 (జనంసాక్షి)**
భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో గురువారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ గీతం, తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాలు, ప్రజా పోరాటాల ఫలితంగా హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో విలీనమైందన్నారు. తెలంగాణ విముక్తి కోసం పోరాడిన యోధుల త్యాగాలను స్మరించుకుంటూ మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడం ఉద్యోగుల బాధ్యత అని తెలిపారు. ప్రజలకు అంకితభావంతో సేవలందిస్తూ ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డీఏవో భగవాన్ రెడ్డితో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 11మంది పేకాట రాయుళ్ల అరెస్ట్

**పెనుబల్లి సెప్టెంబర్ 17 (జనంసాక్షి)**
పేకాట స్థావరంపై పై వి ఎం బంజర్ పోలీసులు దాడి చేసి 11 మందిని అదుపులోనికి తీసుకొని, రూ.2120 నగదు, మూడు మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకున్న సంఘటన గురువారం పెనుబల్లి మండలంలో జరిగింది. వివరాలకు పెనుబల్లి మండలం బయన్న గూడెం గ్రామంలో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో ఎస్ ఐ షాకీర్ తన సిబ్బందితో అక్కడ వెళ్లి దాడి చేశారు, దాడిలో పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేసి వారి వద్ద ఉన్న మోటార్ సైకిళ్ల తో పాటు 112 పేక ముక్కలను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## అనుబోస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా స్మార్ట్ ఇండియా హ్యాక్ థాన్ -2026




**కొత్తగూడెం క్రైమ్,సెప్టెంబర్,17, (జనంసాక్షి):**
సాంకేతిక విద్యారంగంలో వస్తున్న అనేక తాజా మార్పులకు అనుగుణంగా విద్యార్థులను సంసిద్ధులు చేసి, నేటి పోటీ ప్రపంచంలో నిలదొక్కుకునే విధంగా, విద్యార్థులకు ప్రయోగాత్మకంగా తర్ఫీదు ఇచ్చే లక్ష్యంతో భద్రాద్రి జిల్లా పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ మహిళా కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ ఏక్తాన్–2026 స్ఫూర్తిదాయకంగా నిలిచింది.పాల్వంచ అనుబోస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో భారత ప్రభుత్వ మంత్రిత్వ శాఖ, ఇన్నోవేటీవ్ సెల్ ఆధ్వర్యంలో గురువారం స్మార్ట్ ఇండియా హ్యాక్ థాన్ – 2026 కోసం ఇంటర్నల్ హ్యాక్ థాన్ అత్యంత ఉత్సాహ భరిత వాతావరణంలో ప్రారంభమైంది.రెండు రోజుల పాటు జరగనున్న ఈ తొలి రోజు ప్రారంభం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ప్రిన్సిపాల్,ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ఆ ఇంజనీరింగ్ ప్రొఫేసర్ డాక్టర్. జగన్ మోహన్ రాజు హాజరై హ్యాక్ థాన్ ప్రోగ్రాంను ప్రారంభించారు.ఎర్త్ యూనివర్సిటీ సీ. యస్. సీ. విభాగం హెడ్,ప్రొఫేసర్ డాక్టర్. కిషోర్ కుమార్ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమానికి సారధ్యం వహించిన కళాశాల చైర్మన్ టి. భరత్ క్రృష్ణ మాట్లాడుతూ స్మార్ట్ ఇండియా హ్యాక్ థాన్ –2026 ను జాతీయ స్థాయి పోటీలలో పాల్గనడానికి విద్యార్థులను సిద్దం చేసే లక్ష్యంతో ఈ ఇంటర్నల్ హ్యాక్ థాన్ ను నిర్వహిస్తున్నామని,విద్యార్థుల్లో సరికొత్త ఆలోచనలను, స్రృజనాత్మకతను, సమాజంలో సానుకూల ప్రభావం చూపించే పరిష్కార మార్గాలను చూపగలిగేలా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమం లో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్, డాక్టర్.టి. అవని,డైరెక్టర్ యన్. వి. సుబ్బారావు,ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రవి, వైస్ ప్రిన్సిపాల్ జి. వెంకన్న,కో ఆర్డినేటర్ డాక్టర్ డి. ప్రణీత్,వివిధ డిపార్ట్మెంట్స్ విగాధిపతులు,సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కమ్యూనిస్టుల త్యాగ ఫలితమే తెలంగాణ విలీనం

### సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు



**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** కమ్యూనిస్టుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ ప్రాంతం భారతదేశంలో విలీనమైందని సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభను గురువారం ఖమ్మంలోని సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా జాతీయ పతాకాన్ని బాగం హేమంతరావు, అరుణ పతాకాన్ని దండి సురేష్ ఆవిష్కరించారు. అమరవీరులకు నివాళులర్పించిన అనంతరం హేమంతరావు మాట్లాడుతూ.. నిజాం పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు చేపట్టిన సాయుధ పోరాటంలో 4,500 మంది అమరులయ్యారని తెలిపారు. లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి ప్రజల జీవన స్థితిగతుల్లో మార్పు తీసుకొచ్చిన ఘనత కమ్యూనిస్టులదేనన్నారు. ప్రజా సమస్యలపై ఉద్యమాలను మరింత విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జమ్ముల జితేందర్‌రెడ్డి, మహ్మద్ మౌలానా, యర్రా బాబు, సిద్దినేని కర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లో జరిగిన ముగింపు సభకు ఖమ్మం నుంచి సీపీఐ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.

## లలితా సహస్రనామ సహిత లక్ష్మీ పూజలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ



**ఖమ్మం ,సెప్టెంబర్ 17 (జనంసాక్షి)**
శ్రీ బాల గణేష్ ఉత్సవ కమిటీ సారధి నగర్ వారి ఆధ్వర్యంలో 21 వ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన లలితా సహస్రనామ సహిత లక్ష్మీ పూజ కుంకుమ పూజా కార్యక్రమానికి అవసరమైన పూజా సామాగ్రిని మాజీ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ వితరణ చేసి పూజలో పాల్గొన్నారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని మహిళలందరూ సామూహికంగా చేసే కుంకుమ పూజ లాంటి కార్యక్రమాల ద్వారా ఐకమత్యం పెంపొందుతుందని మహిళల పూజల ద్వారా ఈ ప్రాంతం సుభిక్షంగా ఉండాలని భగవంతుని ఆశీస్సులతో ధర్మ పరిరక్షణ జరుగుతూ సోదర భావం పెంపొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇంత బ్రహ్మాండంగా కార్యక్రమాలు నిర్వహించిన కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చేతి శ్రీనివాస్, దండా శివరాం, మల్యాల హరికృష్ణ, చిట్టం శెట్టి శ్రీనాథ్, సంతోష్, ధను, వంగాల రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్విజన్ ప్రాపర్టీస్ 'స్థిర టెక్ సిటీ' ప్రథమ వార్షికోత్సవం

**●నేటి సరైన పెట్టుబడి రేపటి మీ తరాలకు బంగారు భవిష్యత్తు..**

**●నమ్మకానికి కేరాఫ్ అడ్రస్ ఎన్విజన్ ప్రాపర్టీస్.. ●అద్భుతమైన వసతులు ఊహించని లాభాలు..**




**ఖమ్మం, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**
వ్యాపారం అంటే నమ్మకం భూమి మీద పెట్టుబడి వ్యక్తికి తరగని ఆస్తిగా నిలుస్తోందని ఎన్విజిన్ ప్రాపర్టీస్ సీఎండీ కొత్త శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఖమ్మం ఎన్టీఆర్ సర్కిల్లో ఉన్న కార్యాలయంలో సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కొత్త శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి, భారీ కేక్ కట్ చేసి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు.విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచిన ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ 'ఎన్విజన్ ప్రాపర్టీస్' ఆధ్వర్యంలో.. ప్రతిష్టాత్మక మెగా ప్రాజెక్ట్ 'స్థిర టెక్ సిటీ' ప్రథమ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగాయి..ఈ సందర్భంగా సీఎండీ కొత్త శ్రీనివాసరావు మాట్లాడుతూ.. "స్థిర టెక్ సిటీ కేవలం ఒక వెంచర్ మాత్రమే కాదు.. వందలాది కుటుంబాల సొంతింటి కలలను, భవిష్యత్తు పెట్టుబడులను నిజం చేసే ఒక సువర్ణ అవకాశం. కేవలం ఏడాది కాలంలోనే ఎంతోమంది కస్టమర్ల నమ్మకాన్ని గెలుచుకుని, వారి జీవితాల్లో వెలుగులు నింపడం మాకెంతో గర్వంగా ఉంది. మమ్మల్ని ఆదరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు" అని ఆనందం వ్యక్తం చేశారు.కస్టమర్ల నమ్మకమే మా బలం అత్యాధునిక వసతులు, ప్రైమ్ లొకేషన్, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అభివృద్ధి చేసిన ఈ వెంచర్.. భవిష్యత్తులో భారీగా లాభాలను తెచ్చిపెట్టే అద్భుతమైన ఇన్వెస్ట్‌మెంట్ అని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ వార్షికోత్సవ శుభసందర్భంగా సరికొత్త కస్టమర్ల కోసం ప్రత్యేక రాయితీలు, సులభమైన వాయిదా పద్ధతులు లోన్ సౌకర్యాలతో మధ్యతరగతి కుటుంబాలకు అనుగుణంగా ఓపెన్ ప్లాట్స్ చేయడం జరిగింది. ఈ వెంచర్ లో కమర్షియల్ ప్రాజెక్టులు మీ భూమి విలువని మరింతగా పెంచేలా ఉంటుంది. కష్టపడి సంపాదించిన రూపాయి సరైన చోట పెట్టుబడి పెడితే మీ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేసినట్లే ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, సురక్షితమైన భవిష్యత్తుకు ఇప్పుడే పునాది వేసుకోవాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమాలు, సంగీత విభావరి సరదా నృత్యాలు చేస్తూ అందరినీ ఎంతగానో అలరించాయి. వచ్చిన అతిథులకు డైరెక్టర్లు, మేనేజర్లు, మార్కెటింగ్ అసోసియేట్స్ కు సంస్థ తరఫున ఘనంగా సన్మానం చేసి, స్వీట్లు పంపిణీ చేశారు.రాబోయే రోజుల్లో మరిన్ని వినూత్న ప్రాజెక్టులతో కస్టమర్ల ముందుకు వస్తామని, రియల్ ఎస్టేట్ రంగంలో ఎన్విజన్ ప్రాపర్టీస్ నమ్మకానికి మారుపేరుగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సంబరాల్లో సంస్థ డైరెక్టర్లు, మేనేజర్లు, మార్కెటింగ్ అసోసియేట్స్ పెద్ద సంఖ్యలో కస్టమర్లు తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని, ఈ విజయానందాన్ని పంచుకున్నారు.

## చదువుల గణనాథుడికి సరస్వతి పూజలు

### మేధో దక్షిణామూర్తి హోమం - విద్యార్థులచే సరస్వతి పూజ



**ఖమ్మం ,సెప్టెంబర్ 17 (జనంసాక్షి)**
ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్ లోగల తారకరామా ఆటోనగర్లో ఫోర్ వీలర్స్ టెక్నీషియన్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలోశ్రీ మేధో దక్షిణామూర్తి లక్ష్మీ గణపతి హోమం ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ సరస్వతి విద్యార్థులతో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని సీతారామ భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. మండపం వద్ద ప్రతిరోజు గణపతి మాల వేసుకున్న స్వాములకు అన్నదానం నిర్వహించబడును. శనివారం రోజున సిద్ధి బుద్ధి సమేత విగ్నేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం, అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మహంకాళి మల్లికార్జునరావు, తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కేశ గాని రవి, గుజ్జుల వెంకట రెడ్డి ,దొంతర బోయిన భద్రం, కనకం రామకృష్ణ కొనకటి షామేందర్ రెడ్డి, గంగవరపు శ్రీనివాసరావు, పగడం ప్రసాద్, గన్న శ్రీనివాసరావు, రాకేష్ ,భాస్కర్, ఫోర్ వీలర్ టెక్నీషియన్ అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టేకులపల్లిలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**టేకులపల్లి, సెప్టెంబర్ 17(జనంసాక్షి):** మండల కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో విశ్వ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో శ్రీ భగవాన్ విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడి చిత్ర పటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మంతోజు పవన్ కుమార్ చార్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వ బ్రాహ్మణులు మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుడు ప్రపంచపు తొలి వాస్తుశిల్పి, సృష్టికర్తగా ప్రసిద్ధి చెందారని, కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికీ ఆయన ఆదర్శమని పేర్కొన్నారు. విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతో షాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిం చారు. జయంతి వేడుకలకు భక్తులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దీంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. అనంత రం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణులు తౌడోజు బిక్షమయ్య, ధర్మపురి శ్రీనివాసచారి, చంద్రగిరి రాధాకృష్ణ, కట్టుకోజ్వల సురేష్, వజ్రాల పరిపూర్ణ చారి, చిలకమర్రి రామకృష్ణ, భౌరోజు బిక్షమయ్య, బొడ్డుపల్లి బ్రహ్మచారి, వజ్రాల బ్రహ్మయ్య, నోముల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 6 నుంచి 10 శాతానికి ఎస్టీ రిజర్వేషన్లు పెంచిన ఘనత కేసీఆర్ దే

**○ ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ○ కేసీఆర్‌కు ఘనంగా పాలాభిషేకం**



**టేకులపల్లి, సెప్టెంబర్ 17(జనంసాక్షి):** ఎస్టీ వర్గాల రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన ఘనత కేసీఆర్ దేనని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ అన్నారు. ఈ సందర్భంగా ఎస్టీ రిజర్వేషన్లు పెంచి నాలుగు సంవత్సరాలు పూర్తయి న నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ఆధ్వర్యంలో టేకులపల్లి మండలంలోని గ్రామ పంచాయతీలలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా పాలాభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్టీ సంఘాల నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు, గిరిజన సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి తమ కృతజ్ఞతను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గిరిజన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వారు గుర్తుచేసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి బానోతు హరిప్రియ ఆదేశాల మేరకు, టేకులపల్లి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరప్రసాద్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో ఈ పాలాభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురుబీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచడం గిరిజన వర్గాలకు ఎంతో ప్రాధాన్యత కలిగిన నిర్ణయమని అన్నారు. రిజర్వేషన్ల పెంపు ద్వారా విద్య, ఉద్యోగా లు,ఇతర రంగాల్లో గిరిజన యువతకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎస్టీ సోదరులు తెలిపారు. టేకులపల్లి మండలంలోని 36 గ్రామపంచాయతీల్లో ఒకేసారి పాలాభిషేక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గిరిజన వర్గాల్లో



బీఆర్ఎస్ పట్ల ఉన్న అభిమానాన్ని చాటిచెప్పామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,ఎస్టీ సంఘాల ప్రతినిధులు, యువకులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# బుల్లెట్ ట్రైన్ సాధనకై నేడు సూర్యాపేట బంద్

**బంద్ ను విజయవంతం చేయాలని బైక్ ర్యాలీ నిర్వహించిన నాయకులు**

**సూర్యాపేట (జనంసాక్షి):** జాతీయ రహదారి 65కు సమాంతరంగా బుల్లెట్ ట్రైన్, రైల్వే కారిడార్ రావాలని కోరుతూ గురువారం జిల్లా కేంద్రంలో అఖిలపక్షాల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కేంద్రానికి చెందిన అన్ని వర్గాల ప్రజలు బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్లకార్డులు పట్టుకొని బందును విజయవంతం చేయాలని కోరుతూ నినాదాలు చేశారు. రిలే నిరాహార దీక్షలు చేపట్టిన దీక్ష శిబిరం నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా నిర్వహించి దీక్షా శిబిరం వద్ద ముగించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగి ఉన్న ఆటోను ఢీకొట్టిన కారు.. నలుగురికి గాయాలు

**నేరేడుచర్ల సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఎదురుగా బుధవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అతివేగంగా వచ్చిన కారు ఆగి ఉన్న ఆటోను, ఐదు బైకులను ఢీకొట్టడంతో నలుగురికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రమావత్ బాలకృష్ణ (29) తన ఆటో (ఒఉ 05ు 5161) ను మార్కెట్ ఎదురుగా నిలిపి ప్రయాణికులను ఎక్కించుకుంటున్నాడు. అదే సమయంలో నేరేడుచర్ల నుండి మిర్యాలగూడ వైపు వెళ్తున్న కారు (ఒఉ 05ఇ 6879) డ్రైవర్ బీఎల్ఎన్ శర్మ అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ వచ్చి ఆటోను ఢీకొట్టాడు. అదే వేగంతో అక్కడ పార్క్ చేసి ఉన్న ఐదు మోటార్ సైకిళ్లను కూడా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ బాలకృష్ణతో పాటు ఆటోలో ఉన్న ప్రయాణికులు తక్కెళ్ల సుజాత, తక్కెళ్ల రాకేష్, మీసాల శ్రావణిలకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఐదు ద్విచక్ర వాహనాలు దెబ్బతిన్నాయి. బాధితుడు బాలకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సీహెచ్. గోపాల్ రెడ్డి తెలిపారు.



# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**- జాతీయ జెండా ఆవిష్కరణ.. సర్దార్ పటేల్‌కు ఘన నివాళులు.**

**- ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన బీజేపీ శ్రేణులు..**

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి)** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ బూర్గంపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో సారపాక సెంటర్‌లో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం భారతదేశ సమగ్రతకు, హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనానికి కృషి చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ విమోచన కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను నాయకులు స్మరించుకున్నారు. వారి త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

**- మోదీ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన బిజెపి శ్రేణులు**

భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సారపాకలో బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా మొక్కలు నాటినట్లు నాయకులు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ మండల అధ్యక్షుడు బీరకసాయి శ్రీను, జిల్లా కౌన్సిల్ సభ్యుడు చుక్కపల్లి బాలాజీ, జిల్లా కార్యదర్శి బిజ్జం శ్రీనివాస్ రెడ్డి, కేశగాని శ్రీనివాస్ గౌడ్, బీఎంఎస్ రాష్ట్ర నాయకులు వై. వెంకటేశ్వరరావు, దుప్పటి సురేష్, కారం సాయికిరణ్, వెలిశెట్టి రామారావు, జక్కం సత్యనారాయణ, అకిని సర్వేశ్వరరావు, జాదవుల గోవర్ధన్ తదితర నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



# అంబేద్కర్‌ను కించపరిచే రచనలు సహించం..

**○పుస్తకాన్ని నిషేధించి రచయితను అరెస్ట్ చేయాలి**

**○మాల జేఏసీ నిరసన.. పోలీసులకు వినతిపత్రం**





**అశ్వాపురం సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** భారత రాజ్యాంగ నిర్మాత, మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను కించపరిచే విధంగా రచనలు చేస్తున్నారని ఆరోపిస్తూ పినపాక నియోజకవర్గ మాల జేఏసీ ఆధ్వర్యంలో మణుగూరులో నిరసన కార్యక్రమం నిర్వహించారు. పినపాక నియోజకవర్గ కేంద్రమైన మణుగూరు అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాల జేఏసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. అంబేద్కర్ ఆశయాలు, సామాజిక సమానత్వం, రాజ్యాంగ విలువలకు భంగం కలిగించేలా ఉన్నాయని ఆరోపిస్తున్న 'కల్పిత నాయకుడు' పుస్తకాన్ని వెంటనే నిషేధించాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. పుస్తక రచయిత హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుని తక్షణమే అరెస్ట్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా అంబేద్కర్‌ను అవమానించే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని నాయకులు స్పష్టం చేశారు. రాజ్యాంగ నిర్మాతపై అనుచిత వ్యాఖ్యలు, అవమానకర రచనలు చేయడం వల్ల సమాజంలో ఉద్రిక్తతలకు దారితీసే అవకాశం ఉందని పేర్కొంటూ, సంబంధిత అంశంపై ప్రభుత్వం, పోలీసు అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు. అనంతరం మణుగూరు పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు మాల జేఏసీ నాయకులు వినతిపత్రం అందజేశారు. పుస్తకంపై సమగ్రంగా పరిశీలన జరిపి, చట్టపరమైన నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ మాల జేఏసీ అధ్యక్షులు చెట్టి సురేష్ పాల్గొని నిరసనకు మద్దతు తెలిపారు. అంబేద్కర్ గౌరవానికి భంగం కలిగించే చర్యలపై అధికారులు తక్షణమే స్పందించి న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి

## ○మొండికుంటలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం




**అశ్వపురం సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** మొండికుంట గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మర్రి సంధ్య జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్థుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించడంతో పాటు మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారుల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా కృషి చేయాలని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయగలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చలమల్ల శివారెడ్డి, వార్డు సభ్యులు రావిడి శంభారెడ్డి, కొల్లు మంగమ్మ, పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి, పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి రేగా కాంతారావు భరోసా..

### మల్లెలమడుగు, మొండికుంటలో విస్తృతంగా పర్యటన..

### మృతుల కుటుంబాలకు పరామర్శ.. గాయపడిన వారికి ఆత్మీయ పలకరింపు..



**అశ్వాపురం సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు అశ్వాపురం మండలంలోని మల్లెలమడుగు, మొండికుంట గ్రామాల్లో గురువారం విస్తృతంగా పర్యటించారు. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన వారి కుటుంబాలను పరామర్శించి, మృతుల చిత్రపటాలకు నివాళులర్పించారు. బాధిత కుటుంబాలకు తన అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు. మల్లెలమడుగులో బీఆర్ఎస్ కార్యకర్త పద్దం రామకృష్ణ భార్య పద్దం చుక్కమ్మ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కమటం వెంకన్న భార్య కమటం సోమమ్మ, మచ్చ లక్ష్మి, రాగం సత్యం కుటుంబాలను రేగా కాంతారావు పరామర్శించారు. రాగం సత్యం దశదిన కర్మలకు హాజరై చిత్రపటానికి నివాళులర్పించారు. అలాగే ప్రమాదాల్లో గాయపడిన బీఆర్ఎస్ నాయకులు త్రిపురారి వెంకటేశ్వర్లు (చంటి), సీపీఎం నాయకులు బొడ్డు రాములును వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. తనకు స్వాగతం పలికే ర్యాలీలో ప్రమాదానికి గురై గాయపడిన అభిమాని కుక్కల రాంబాబును పరామర్శించి, వైద్య ఖర్చుల కోసం రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. వీరాభిమాని చాప రామ్ ఇంటికి వెళ్లి ఆప్యాయంగా మాట్లాడారు. మొండికుంటలో అనారోగ్యంతో మృతిచెందిన బీఆర్ఎస్ నాయకులు ఇర్ప భద్రం, యువ నాయకులు పాయం రాజు కుటుంబాలను పరామర్శించి, వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు మనోధైర్యం కల్పిస్తూ, ఎల్లవేళలా అండగా ఉంటానని రేగా కాంతారావు హామీ ఇచ్చారు.



# అలవాల జనార్దన్ రావు సేవలు మరువలేనివి

**చింతకాని, సెప్టెంబర్ 17 (జనంసాక్షి ):** కాంగ్రెస్ నాయకులు అలవాల జనార్ధన్ రావు సేవలు మరువ లేని గ్రామ కాంగ్రెస్ నాయకులు ఇనుకుళ్ళ నాగసురారెడ్డి కొనియాడారు. గురువారం పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన అంజనాపురం యూత్ కు 40 వేల రూపాయల విలువచేసే సౌండ్ సిస్టమును అలవాల జనార్దన్ రావు అందజేశారు. ఈ సందర్భంగా నాగసూరారెడ్డి మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న అంజనాపురం యూత్ కు జనార్దన్ రావు సౌండ్ సిస్టమును వితరణగా ఇవ్వటం సంతోషకరమన్నారు. అనంతరం అలవాల జనార్దన్ రావుని అంజనాపురం యూత్ శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జనార్దన్ రావు మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడంలో ఆత్మ సంతృప్తి కలుగుతుందని పేర్కొన్నారు. గ్రామానికి తన వంతు సహాయం ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు, కాంగ్రెస్ నాయకులు కొమ్మినేని నాగేశ్వరరావు, దేవరపల్లి సుధాకర్ రెడ్డి, కిలారు వెంకటేశ్వర్ రెడ్డి, నల్లగొండ వెంకయ్య, చిలప వెంకయ్య, చింతాల శ్రీనివాసరావు, మండే రామారావు, సింగారపు వీరమల్లు అంజనాపురం యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగుంట పాఠశాలలో చెత్త నిర్వహణపై అవగాహన

### ○నాలుగు రకాలుగా చెత్తను వేరు చేసి సేకరించాలి

### ○పాఠశాల స్థాయి నుంచే పరిశుభ్రత అలవాట్లు పెంపొందించాలి



**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 17 (జనం సాక్షి)** అన్నపురెడ్డిపల్లి మండలంలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గురువారం 'వివిధ రకాల చెత్తల సేకరణ?నిర్వహణ' అంశంపై విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద కుమార్, గ్రామ సర్పంచ్ సున్నం నాగభూషణం, ఉపసర్పంచ్ వేముల నరేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సురోజు నరేష్ మాట్లాడుతూ గ్రామంలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, శానిటేషన్ చెత్త, ప్రత్యేక హానికరమైన చెత్తగా నాలుగు రకాలుగా వర్గీకరించి వేర్వేరుగా సేకరించాలని వివరించారు. చెత్తను సరైన విధంగా వేరు చేసి నిర్వహించడం ద్వారా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచవచ్చన్నారు. మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద కుమార్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ చెప్పిన 'గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలు' అనే విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ గ్రామాల్లో స్వచ్ఛత, పరిశుభ్రతను నిరంతరం పాటించాలని సూచించారు. పరిశుభ్రమైన వాతావరణం కోసం విద్యార్థులు కూడా తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలన్నారు. సర్పంచ్ సున్నం నాగభూషణం మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగడంతో పాటు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిర్దేశించిన చెత్త కుండీల్లోనే వేయాలని సూచించారు. పాఠశాల స్థాయి నుంచే పరిశుభ్రత అలవాట్లను పెంపొందించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు శంకర్ మహదేవన్, ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి

**భద్రాచలం సెప్టెంబరు 17 (జనంసాక్షి)** భద్రాచలంలో ఈ నెల 13న ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బస్టాండు వెనుక నివాసం ఉండే కోడెం విజయ కుటుంబాన్ని బీఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితురాలి భర్త చంద్రమౌళి, కుమారుడు శ్రీనివాస్తో మాట్లాడి ఓదార్చడంతో పాటు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే బాధిత కుటుంబానికి తగిన న్యాయం చేస్తామని, అన్ని విధాల ఆదుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఆకోజు సునీల్, రేపాక పూర్ణ, బాబి తదితరులు పాల్గొన్నారు.

## మల్లెలమడుగులో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**అశ్వాపురం సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని మల్లెలమడుగు గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మచ్చా నర్సింహారావు జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ విమోచన దినోత్సవ ప్రాధాన్యతను స్మరించుకుంటూ, తెలంగాణ కోసం పోరాడిన వీరుల త్యాగాలను గుర్తుచేసుకున్నారు. ప్రజల ఐక్యత, గ్రామాభివృద్ధి, సంక్షేమం కోసం అందరూ సమష్టిగా కృషి చేయాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జ్యోతి రెడ్డి, గ్రామస్తులు పాల్గొని జాతీయ జెండాకు గౌరవం తెలిపారు. అనంతరం కార్యక్రమాన్ని ఘనంగా ముగించారు.



# అమర జవానులకు శ్రీ ఆదర్శ విద్యార్థుల ఘన నివాళి

**చింతకాని , సెప్టెంబర్ 17 (జనంసాక్షి)** ఖమ్మంలోని ఫ్రీడం పార్కులో ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన అమర జవానుల స్మారక స్థూపాన్ని నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయం విద్యార్థులు గురువారం సందర్శించారు. ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ ఆఫ్ తెలంగాణ అఫీషియల్ స్పోక్స్ పర్సన్ సత్యమూర్తి అరుణ్ కుమార్ పాల్గొని దేశ రక్షణలో జవానులు పోషిస్తున్న పాత్ర గురించి వివరించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో దేశ రక్షణకు ఏ విధంగా పాటు పడతారో విద్యార్థులకు వివరించారు. విద్యార్థులలో దేశభక్తి, జాతీయ సమైక్యత పెంపొందించటానికి ఈ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని వివరించారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే దేశభక్తిని కలిగి ఉండాలని, అత్యుత్తమ క్రమశిక్షణను అవలంబించాలని ఆయన సూచించారు. అవసరమైతే దేశం కోసం పోరాడేందుకు ప్రతి ఒక్కళ్ళు సిద్ధంగా ఉండాలని ఆయన విద్యార్థులకు సూచించారు. స్మారక స్థూపం వద్ద అమర జవానులకు విద్యార్థులు అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ బోడేపూడి కిరణ్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మున్సిపల్ చైర్మన్ కమిషనర్ తో కార్మికుల చర్చలు సఫలం

## సమ్మె విరమించిన మున్సిపల్ కార్మికులు



**కల్లూరు సెప్టెంబర్ 17(జనం సాక్షి)**
తమ 9 నెలల పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని బుధవారం నుండి కల్లూరు మున్సిపాలిటీ కార్మికులు ఏఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెను గురువారం తాత్కాలిక విరమణ చేశారు. మున్సిపాలిటీ చైర్మన్ దరావత్ మోహన్, కమిషనర్ నరసింహ మున్సిపల్ కార్మికుల తోటి చర్చలు నడిపి తక్షణం నాలుగు నెలల వేతనాలను విడుదల చేయడంతో కార్మికులు సమ్మెను తాత్కాలిక విరమణ చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ సీనియర్ నాయకులు సింగు నరసింహారావు, జిల్లా నాయకులు తోట రామాంజనేయులు, రావి శివరామకృష్ణ, మున్సిపాలిటీ కార్మిక సంఘం నాయకులు తదితరులు మాట్లాడుతూ మున్సిపాలిటీ కార్మికులు వేతనాల కొరకు సమ్మెలు చేయటం దురదృష్టకరమన్నారు. ఏఐటియుసి సమ్మెకు స్పందించిన మున్సిపాలిటీ చైర్మన్, అధికారులు ఆరు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించడానికి సుముకుత వ్యక్తం చేశారన్నారు . నాలుగు నెలల జీతాన్ని తక్షణమే అందించడంతోపాటు మరో రెండు నెలల జీతం అక్టోబర్ మొదటి తారీకు వరకు చెల్లించేలా చర్య లు చేపడతామని తెలపడంతో చర్చలు సఫలమయ్యాయని తె తెలిపారు. దీంతో నిరవధిక సమ్మె ను తా త్కా లి క ం గా నిర్మిస్తున్నామని కార్మిక సంఘం నాయకులు పే ర్కొ న్నా ర ు. ఈ కా ర్య క్ర మ ం లో ఏఐటీయూసీ నాయకులు వేము రాంబాబు, బికేఎంయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ కల్లూరు మండల అధ్యక్ష కార్యదర్శులు ఓడల కృష్ణ, సయ్యద్ వజీర్ మియా మున్సిపల్ కార్మికులు చింతపల్లి శ్రీను, బాబు గౌడ్, చిన్న, రాంబాబు మణిరాజు యశోద, అంజలి, మరియమ్మ , కోశాధికారి కంభంపాటి ప్రకాష్ ఖమ్మం పాటి సుధాకర్ గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర నేటి తరానికి తెలియాలి

### సీపీఎం మండల కన్వీనర్ వేణు



**చంద్రుగొండ, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సీపీఎం మండల కన్వీనర్ వేణు అన్నారు. గురువారం స్థానిక సీపీఎం కార్యాలయంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రామడుగు వెంకటాచారి అధ్యక్షతన జరిగిన సభలో వేణు మాట్లాడుతూ నిజాం పాలనలో భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరీ, అక్రమ వసూళ్లు, అణచివేతకు వ్యతిరేకంగా రైతులు, కూలీలు, మహిళలు ఐక్యంగా పోరాడారని తెలిపారు. 1946లో ప్రారంభమైన ఈ పోరాటం 1951 వరకు కొనసాగిందన్నారు. మల్లు స్వరాజ్యం వంటి మహిళా పోరాట యోధులు ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.నేటి తరానికి ఈ చారిత్రక పోరాట స్ఫూర్తిని అందించడంతో పాటు భూమి, ఉపాధి, కనీస వేతనాలు, విద్య, వైద్యం, సామాజిక భద్రత వంటి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గోగుల తిరుమలయ్య , పోటురు భద్రరావు, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, పార్టీ సభ్యులు అబ్దుల్ రెహమాన్, ఉపతల గోపాల్ ,చీదర ప్రసాద్, చల్లా కృష్ణయ్య, దాసరి సీతారాములు, మహిళా సంఘం నాయకురాలు జైతున్ బేగం, గిరిజన సంఘ నాయకులు కాక హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

## - తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి)**
తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ కె.ఆర్.కె. ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రజా పాలన దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపెల్లి సుధాకర్ రెడ్డి, బూర్గంపహాడ్ సర్పంచ్ మందా నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బెల్లంకొండ వాసుదేవరావు, సారపాక గ్రామ కాంగ్రెస్ నాయకులు తిరుపతి చంటి, పినపాక నియోజకవర్గ ఎస్సీ సెల్ ఇన్చార్జి కొట్టే అనిల్ కుమార్, కాంగ్రెస్ ఎస్టీ సెల్ నాయకుడు బర్మావత్ రాంబాబు నాయక్, జీపీఓలు ప్రసాద్, వెంకన్న, ఆర్ఐతో పాటు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దగోపతి విద్యార్థికి ద్వితీయ బహుమతి

**కొణిజర్ల, (జనంసాక్షి) :**
జాతీయ సైన్స్ సెమినార్?2026లో భాగంగా నిర్వహించిన ఖమ్మం జిల్లా స్థాయి సెమినార్ పోటీల్లో జెడ్పీహెచ్ఎస్ పెద్దగోపతి పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి జె. గిరిచరణ్ ద్వితీయ బహుమతి సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థిని ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి సదానందం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. మార్క్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. భవిష్యత్తులో మరింత కష్టపడి చదివి మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య ఉపాధ్యాయులు షేక్ రంజాన్, ఏ భావసాన్, ఎం. నరసింహారావు, ఎన్. శ్రీనివాసరావు, కె.వీ.ఎల్. నరసింహారావు, చ. రాజేశ్వరి, కటారి శ్రీనివాసరావు, శైలజ, మాధవి, శ్రీలత, చింతల రాంబాబు, లలిత, పుల్లారావు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి



**చంద్రుగొండ, సెప్టెంబర్ 17 (జనం సాక్షి):**
ఖమ్మం పట్టణంలో ఈ నెల 28, 29, 30 తేదీల్లో నిర్వహించనున్న అఖిల భారత రైతు కూలీ సంఘం నాలుగో జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు చంద్రారెడ్డి, రాష్ట్ర నాయకులు ఎస్కే ఉమర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం చంద్రుగొండ బస్టాండ్ కేంద్రంలో మహాసభల పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు, పంటలకు గిట్టుబాటు ధర, హరితహారం పేరుతో ఆదివాసీల నుంచి తీసుకున్న భూములు, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలపై మహాసభల్లో చర్చించ నున్నట్లు తెలిపారు. 18 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఈ నెల 28న ఎస్సార్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాలలో జరిగే భారీ బహిరంగ సభకు రైతులు, కూలీలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి జె. సీతారామయ్య, ఏఐకేఎంఎస్ నాయకులు రాంబాబు, నాగేశ్వరరావు, కామేషు, వెంకటేశ్వర్లు, జానీ, వెంకట్రావు, భీముడు, శ్రీను, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ అధికారుల కొరడా

## 175 కిలోల పాడైన ఆహారం ధ్వంసం.. రెండు హోటల్ చర్యలు

**ఆత్మకూరు (ఎం) జనంసాక్షి :**
ఎఉ ాంఈఇ కమిషనర్ ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి ఫుడ్ సేఫ్టీ అధికారి ఎన్. శివశంకర్రెడ్డి గురువారం ఆత్మకూరు మండలకేంద్రం లోని పలు హోటళ్లలో తనిఖీలు నిర్వహించారు. ద్వారక హోటల్లో 25 కిలోల పాడైన ఆహార పదార్థాలను ధ్వంసం చేసి, అనుమానాస్పద పదార్థాల నమూనాలను ప్రయోగశాలకు పంపించారు.బాబా రామ్దేవ్ హోటల్లో ఫుడ్ లైసెన్సు లేకుండా నిర్వహణతో పాటు అపరిశుభ్రత, సరైన లేబుళ్లు లేకపోవడం వంటి లోపాలను గుర్తించారు. పురుగులు పట్టిన ఆహారం, కాలం చెల్లిన కూల్డ్రింక్స్, నూనెలు తదితరాలు కలిపి సుమారు 150 కిలోల అనర్హ ఆహార పదార్థాలను ధ్వంసం చేసి డంపింగ్ యార్డుకుతరలించారు. డ్రైనేజీ లీకేజీ, దుర్వాసన, ఈగలు, పందులు, కోతుల సంచారంతో తీవ్ర పారిశుధ్య లోపాలు ఉన్నట్లు గుర్తించి హోటల్ను మూసివేయించారు. అనుమానాస్పద వంట నూనె, బాస్మతి బియ్యం నమూనాలను పరీక్షలకు పంపినట్లు అధికారి తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై పరీక్షల నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆహార



వ్యాపారులు పరిశుభ్రత, పారిశుధ్య ప్రమాణాలు, ఫుడ్ సేఫ్టీ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.



# యువమ్ గణేష్ను దర్శించిన 'తెల్ల కాగితం' చిత్ర బృందం



**ఖమ్మం, (జనంసాక్షి) :**
**'తెల్ల కాగితం'** సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా చిత్ర బృందం ఖమ్మం రేవతి సెంటర్లో ఏర్పాటు చేసిన 33 అడుగుల ఎత్తైన నరసింహ వినాయకుడిని సందర్శించింది. ఈ సందర్భంగా చిత్ర బృందం డాక్టర్ కూరపాటి ప్రదీప్ ఆధ్వర్యంలోని యువమ్ గణేష్కు ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ విఘ్నేశ్వరుని ఆశీస్సులు పొందింది. అనంతరం చిత్ర హీరో రోషన్ , హీరోయిన్ నక్షత్ర, నటుడు రాజ్ కుమార్ , దర్శకుడు రమేష్ బండ్రెడ్డి , నిర్మాత కృష్ణ కొమ్మలపాటి నిర్వాహకులతో కలిసి ఫొటోలు దిగారు. గణేష్ ఉత్సవాల సందడి మధ్య తమ సినిమా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని చిత్ర బృందం పేర్కొంది. యువతను ఆకట్టుకునే కథాంశంతో రూపొందుతున్న 'తెల్ల కాగితం' సినిమా విజయవంతం కావాలని, చిత్ర యూనిట్ సభ్యులందరికీ మంచి విజయాన్ని అందించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. సినిమా ప్రచారంలో భాగంగా ఖమ్మం నగరానికి విచ్చేసిన 'తెల్ల కాగితం' చిత్ర బృందానికి డాక్టర్ కూరపాటి ప్రదీప్, యువమ్ ప్రతినిధులు కుక్కల రాజా, మహేష్ మరియు అభిమానులు ఘన స్వాగతం పలికారు. రేవతి సెంటర్లో కొలువైన యువమ్ గణేష్ సాక్షిగా 'తెల్ల కాగితం' చిత్ర బృందం సందడి చేయడంతో అక్కడ పండుగ వాతావరణం నెలకొంది.

# గిరిజనుల ఆరాధ్య దైవం కెసిఆర్

**కల్లూరు సెప్టెంబర్ 17(జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్రంలోని గిరిజనుల ఆరాధ్య దైవం కేసీఆర్ మాత్రమేనని కల్లూరు మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ సీనియర్ నాయకులు అజ్మీర జమలయ్య అన్నారు. గిరిజనలకుఆరు శాతం నుండి 10 శాతం వరకు రిజర్వేషన్లు పెంచి నాలుగు సంవత్సరాల పూర్తయిన సందర్భంగా సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సూచనల మేరకు కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని జిడిబి పల్లి లో గురువారం మాజీ సీఎం తెలంగాణ సాధికుడు కెసిఆర్ చిత్రపటానికి గ్రామస్తులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ హయంలోనే ప్రత్యేక గిరిజన పంచాయతీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మన అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి, తండాలలో గూడేలలో మౌలిక సదుపాయాలు కల్పించిన ఘనత కేసీఆర్ దేనని కొనియాడారు. లంబాడి గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ జన్మదినాన్ని, అధికారికంగా నిర్వహించటం జరిగిందని, హైదరాబాదులో సేవాలాల్ భవనం నిర్మించిన ఘనత ఆయనదేనన్నారు. అదేవిధంగాకల్లూరు మండలం పరిధిలో హనుమా తండా, వాచ్యానాయక్ తండా, ఎర్ర బంజారా, లక్ష్మీపురం, ఓబుల్ రావు బంజారా బత్తుల పల్లి గిరిజన తండాలలో గిరిజనుల హక్కులు, సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు కృతజ్ఞతగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామాల్లోని గిరిజన నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తొలి తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ గిరిజనుల అభివృద్ధి కోసం 3,146 తండాలను నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనుల అభ్యున్నతికి, తండాల స్వయం పాలనకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. ఆయా గిరిజన గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు శ్రీను, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బానోత్. కృష్ణ, మండలంనాయకులు అజ్మీరా. జమలయ్య, అజ్మీర చింతామణి, భూక్యమాన్సింగ్, మాజీ జెడ్పిటిసి జర్పులలీలావతి,,డాన్ ప్రసాద్, లక్ష్మణ్, నేపాల్ కృష్ణ జరుపుల రాములు, బంతిరామ్ హేమ్లా కునుసోత్ రవి, మాజీ సర్పంచ్ బానోత్ బాబు, బానోత్ బాలు, మమత, కార్యకర్తలు, గిరిజన ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.









# యువ" ప్రధాన మంత్రి మెంటార్ షిప్ విద్యార్థికి ప్రశంసలు

**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి)**
ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయిలో యువ రచయితల కోసం ప్రధాన మంత్రి మెంటార్ షిప్ పథకం 2.0 యువ వర్ధమాన బహు ముఖ ప్రజ్ఞావంతులైన యువ విద్యార్థి రచయితలను ప్రోత్సహించే ప్రాజెక్టు కు ఎస్ఆర్ బిజి ఎన్ఆర్ లో 2024 లో డిగ్రీ తృతీయ సంవత్సర విద్యార్థి మాదాసు ఉదయ్ కిరణ్ ఎంపికై ప్రజా స్వామ్యం మరియు దాని సంస్థలు అనే అంశంపై పరిశోధనాత్మక ధ్యయన నివేదికను సమర్పించారని కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా గురువారం సన్మానించి అభినందన పూర్వక ప్రకటన తెలిపారు.ప్రతినెల యాభై వేల రూపాయలు చొప్పున ఆరునెలల కాలంలో విద్యార్థ మూడు లక్షల రూపాయల గౌరవ భృతిని అందుకున్నారని తెలిపారు.ఈపరిశోధన సారాంశాన్ని నేషనల్ బుక్ ట్రస్ట్ ప్రచురించినదని వెల్లడించారు .ఈ సందర్భంగా పుస్తకాన్ని ఆవిష్కరించారు విద్యార్థులు ఉదయ్ కిరణ్ ను స్ఫూర్తి గా ఇటువంటి జాతీయ స్థాయి పథకాలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.విశ్రాంత తెలుగు అధ్యాపకులు డా.సీతారాం ఉదయ్ ని ప్రత్యేక ప్రోత్సాహాన్ని అందించారని కొనియాడారు.కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి డా.రవివర్ధన్, ఎకనామిక్స్ విభాగాధిపతి డా.లక్ష్మణరావు, అధ్యాపకులు డా.ఎం.పిచ్చయ్య,డా.వేణుమాధవ్,డా.పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**మధిర, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**
మధిర మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన యోధులకు ఆమె నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధులకు తెలంగాణ పుట్టినిల్లని,ఈ నేల ఎప్పుడూ ప్రజాచైతన్యాన్ని రగిలిస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. సుదీర్ఘ పోరాట చరిత్రలో సెప్టెంబర్ 17వ తేదీకి ప్రత్యేక స్థానం ఉందని గుర్తుచేశారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో మధిర సమగ్ర అభివృద్ధి సాధిస్తోందని, అన్ని రంగాల్లోనూ పట్టణాన్ని ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. శామ్యూల్ పాల్, వైస్ చైర్మన్ కోనధని కుమార్, కౌన్సిలర్లు బాణావత్ రమణ నాయక్, యన్నం కోటేశ్వరరావు, గద్దల మాధురి, శ్రీపాల శెట్టి వెంకటరావు, నగరికంటి రాజేశ్వరి, వంకాయలపాటి నాగేశ్వరరావు, ములకలపల్లి వినయ్ కుమార్, దారా నాగార్జున,కాంగ్రెస్ నాయకులు సూరంశెట్టి నాగభూషణం, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, పారుపల్లి విజయ్ కుమార్, జిల్లా నాయకులు కర్నాటి రామారావు,మిరియాల వెంకటరమణ గుప్తా, సూరంశెట్టి కిషోర్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, కార్మికులు మరియు వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మొక్కలు నాటి సంరక్షించాలి..

**వనమైసమ్మ ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే బాలు నాయక్..**

**చింతపల్లి, సెప్టెంబర్ 17(జనంసాక్షి)**
పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. చింతపల్లి మండలం పోలేపల్లి?రాంనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని వనమైసమ్మ గుడి వద్ద కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మొక్కలు నాటడంతో పచ్చదనం పెరగడంతో పాటు వాతావరణ సమతుల్యత కాపాడబడుతుంద న్నారు. కాలుష్యాన్ని తగ్గించి స్వచ్ఛమైన గాలిని అందించడంలో చెట్లు కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. మొక్కలు నాటడంతోనే బాధ్యత పూర్తి కాదని, వాటిని సంరక్షించి పెద్ద చెట్లుగా ఎదిగేలా చూడాలని సూచించారు. ప్రతి గ్రామంలో విస్తృతంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో ప్రజలు, యువత, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జాటావత్ హరినాయక్, దొంతమోని యాదమ్మ, మాస భాస్కర్, దొంతినేని వెంకటేశ్వరరావు, సిద్ద గోని కృష్ణగౌడ్, మునుకుంట్ల శేఖర్, కొడిదొడ్డి శంకర్, కొప్పుల జంగయ్య, నేనావత్ జవహర్లాల్, నేనావత్ వసంత్నాయక్, ఉప్పు శ్రీశైలం, కేతావత్ శ్రీను, మునుకుంట్ల శేఖర్గౌడ్తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



# కాసర్ల పహాడ్ లో అమరవీరుల కుటుంబాలకు సన్మానం

**జాజిరెడ్డిగూడెం మండల సెప్టెంబరు 17 (జనంసాక్షి)**
జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కాసర్ల పహాడ్ లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమర వీరుల కుటుంబాలను గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ మంచాల లలిత రామ్మూర్తిలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సన్మానం పొందిన సన్మాన గ్రహీతలు వేముల వెంకటమ్మ , దిర్శినపు లచ్చువమ్మ, సిరికొండ లచ్చువమ్మ, వేముల పెద్ద నర్సయ్య, దిర్శినపు రాజేష్, పూసలి చిన్న రామయ్య గ్రామస్తులు మచ్చ నరసయ్య, సకినాల మధుకర్, లొడంగి లింగరాజు, కొంగల సంజీవ, మంచాల నరసయ్య, రవి నాయక్, ఎస్ కె భాష, మచ్చ సుందర్, తదితరులు పాల్గొన్నారు.



# రామాలయ సిబ్బందిని అవమానించారంటూ ఫిర్యాదు

**○ సామాజిక మాధ్యమంలో అభ్యంతరకర వ్యాఖ్యలపై ఉద్యోగుల అభ్యంతరం**

**భద్రాచలం సెప్టెంబరు 17 (జనంసాక్షి)**
భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం సిబ్బందిని అవమానించేలా సామాజిక మాధ్యమంలో వ్యాఖ్యలు, వీడియో ప్రచురించారంటూ ఆలయ ఉద్యోగులు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణానికి చెందిన ఓ ప్రముఖ వ్యాపార సంస్థ నిర్వాహకుడు ఆలయ సిబ్బంది భక్తులతో విధి నిర్వహణ సమయంలో వ్యవహరిస్తున్న తీరుపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తూ వీడియో విడుదల చేశారని వారు ఆరోపించారు. ఈ వీడియోలో తమపై చేసిన వ్యాఖ్యలు ఉద్యోగుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొంటూ గురువారం పట్టణ పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆలయ విధుల్లో ఉన్న సిబ్బందిపై సామాజిక మాధ్యమాల వేదికగా అవమానకర వ్యాఖ్యలు చేయడం సరికాదని, దీనిపై విచారణ జరిపి సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. ఆలయ సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు పరిశీలన చేపట్టినట్లు తెలిసింది.

# అసమాన తల సమాజాన్ని అసాధారణ త్యాగాలతో మార్చాలి:పోటు రంగారావు

**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి)** ప్రపంచంలో అసమానతలు పెరిగిపోయి ప్రజలు అనేక నిరుద్యోగము అధిక ధరలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వీటన్నిటికీ కారణమైన పాలకులు అనుసరిస్తున్న పెట్టుబడి దారి కార్పొరేట్ దోపిడీ విధానాలపై కార్మిక వర్గం అన్ని వర్గాల ప్రజలు పోరాటాలు నిర్వహించాలని సిపిఐ ఎంఎల్ మాసులైన్ రాష్ట్ర కార్యదర్శి పోటురంగారావు పిలుపునిచ్చారు. గురువారం నిజాంబాద్ జిల్లాలో సిరికొండ మండలం గట్కోలు గ్రామంలో పార్టీ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి కృష్ణ అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా "రాజకీయ భూగోళం – జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు" పోటు రంగారావు హాజరై పాల్గొని ప్రసంగిస్తూ, దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక సంక్షేమం పేరిట 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి, కార్మిక హక్కులను కాలరాచివేసిందని కార్మికులను కట్టు బానిసలుగా యాజమాన్యాలకు లాభాలు చేకూర్చే వారిగా తయారుచేసినారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్మనీలోహిట్లర్ కు రచయితలు, ఉద్యోగులు, మధ్య తరగతి వర్గాలు మద్దతు తెలిపినందున నిరంకుశ విధానాలతో ప్రజల పైన ఆర్థిక,రాజకీయ సంక్షోభాలను పక్కదారులు పట్టించడానికి ఫాసిస్ట్ విధానాలు రుద్ది ప్రజలను ఊ చకోతకోశారని, నేడు భారతదేశంలో కూడా, బిజెపి ఆర్ఎస్ఎస్ శక్తులు ప్రజల మధ్య చీలికలు తీసు కొచ్చే మతోన్మాదాన్ని రెచ్చ గొడుతూ ఫాసిస్టు విధానాలను అమలు చేస్తున్న తరంలో ఉద్యోగులు మరి తదిత వర్గా లు వారికి మద్దతు ఇవ్వటం, జై శ్రీరామ్ తో పలకరించు కోవడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.




అయోధ్యలో రాముని ఆలయం నిర్మాణం లో ఆర్ఎస్ఎస్,బి జె పి,బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్తు కార్యకర్తలు 2000 కోట్ల రూపాయలను అవినీతి చేశారని దానిమీద సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులైన వారిని కఠినంగా గా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. మహికో, కార్గిల్ కంపెనీలు వ్యవసాయ రంగాన్ని కబలించడానికి మోడీ ప్రభుత్వం వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చి సహకరిస్తుందని ఆయన విమర్శించారు. కౌలు రైతులు 22 లక్షల మంది తెలంగాణలో ఉన్నారని,వారు గిట్టుబాటు ధరలు లేకపోవడం వలన ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరానికి 5 లక్షల మంది వ్యవసాయ రంగం నుండి గెంటివేయబ డుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో గౌతమ్ ఆధానీ వ్యాపారం కూల్ డ్రింక్స్, మంచినీళ్లు, ఐటి రంగం, రోడ్లు, బొగ్గు మొదలైన వాటిల్లో165దేశాల్లో వ్యాపారాలు చేస్తూ, లక్షల కోట్ల రూపాయలు సంపాదించాడని, 1500 రెట్లు గౌతం అదాని సంపద పెరిగిందని మోడీ అండదండలు మెండుగా ఉన్నాయని ఆయన విమర్శించారు. షాపూర్ మిస్త్రి ఐ టీ రంగం మీద పట్టు సంపాదించాడ ని కార్మికుల శ్రమ శక్తి తో సంపాదించాడనిఅయన అన్నారు. పెట్టు బడి దారి విధానం ధనవంతులవైపు ఉంటుందని, భారతదేశంలో పెట్టుబడిదారీ విధానం అమలవుతుందని దానికి వ్యతిరేకంగా ప్రజల పోరాడాలని ప్రజల పిలుపునిచ్చారు.



## కల్లూరులోఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**కల్లూరు సెప్టెంబర్ 17(జనం సాక్షి)**
కల్లూరు మండలం లోని ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. కల్లూరు సబ్ కలెక్టర్ ఢ సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సాయుధ పోరాటంలో అమరులైనవారికిఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు.స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ డి హరిత ఎన్ ఎస్ పి లో గల ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మందిరం ఆవరణలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నవ్య కాంత్,మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ పొదిలి పద్మ , మండల పశువైద్య కార్యాలయంలో డాక్టర్ మమత, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్. రైతు వేదికలో అగ్రికల్చరల్ అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు. మండలంలోని పంచాయతీ కార్యాలయాల్లో ఆయా పంచాయతీల సర్పంచులు, మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు. ప్రజా పాలన దినోత్సవం వేడుకలలో కల్లూరు ఏఎంసి మాజీ చైర్మన్ భాగం నీరజాదేవి, మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ నరసింహ, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి,మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ, పలువురు పుర ప్రముఖులు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు , కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు ,ప్రజా ప్రతినిధులు, మున్సిపాలిటీ కౌన్సిలర్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రుపాలెంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం




**ఎర్రుపాలెం, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**
తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం గురువారం ఎర్రు పాలెం తాసిల్దార్, కార్యాలయం లో తాసిల్దార్, సునీత ఎలి జిబెత్, మండల పరిషత్ కార్యా లయంలో ఎంపీడీవో శారదా దేవి, జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు.అలాగే వ్యవసాయ కార్యాలయం లో ఏవో, శివ సాయి, ఎంఈఓ, కార్యాలయంలో బి.మురళీమోహన్రావు జెండా ఆవిష్కరించారు.పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించి ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సునీత ఎలిజిబెత్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో తమ వంతు కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ, లు, రవికుమార్, శిరీష ,సర్వేయర్ రాజశేఖర్ రెవెన్యూ సిబ్బంది,మండల పరిషత్ కార్యాలయం ఎంపీ ఓ, త్యాగరాజు కృష్ణ, పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా విమోచన దినోత్సవం



**ఎర్రుపాలెం, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**
భారతీయ జనతా పార్టీ ఎర్రుపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎర్రుపాలెం మండల కేంద్రంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కార్యవర్గ సభ్యులు నూతక్కి.నరసింహారావు, మండల అధ్యక్షుడు అనుమోలు సురేష్ , ఆధ్వర్యంలో స్వర్గీయ సర్దార్ జమలాపురం కేశవరావు మరియు మండపాటి రామచంద్ర రావు, స్మారక చిహ్నాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కార్యవర్గ సభ్యులు నూతక్కి నరసింహారావు, జెండాను ఆవిష్కరించి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.అనంతరం బిజెపి నాయకుల ఆధ్వర్యంలో భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ, జన్మదిన వేడుకను ఘనంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని స్థానిక మండల తాసిల్దార్, సునీత ఎలిజిబెత్ కి వినతిపత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అనుమోలు సురేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు నూతక్కి నరసింహారావు కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శులు కొమ్మినేని కృష్ణారావు పుప్పాల చంద్రమౌళి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరరావు మండల ప్రధాన కార్యదర్శి కత్తి రవి మండల ఉపాధ్యక్షులు రావిరాల అచ్చారావు రాంబాబు కాలసాని రాంబాబు మండల నాయకులు కాలసాని రాంబాబు ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు కన్నా రామకృష్ణ ఎర్రుపాలెం బూత్ ధ్యక్షులు మిర్యాల వెంకటేశ్వరరావు కొత్తపాలెం గ్రామ బూత్ అధ్యక్షుడు కే ధర్మారావు మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు వి లక్ష్మి బుచ్చిరెడ్డిపాలెం బూత్ అధ్యక్షుడు వి శ్రీనివాసరావు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఖమ్మం లో జరగు అఖిలభారత రైతుకూలీ సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

**తుంగతుర్తి సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**
ఖమ్మంలో ఈనెల 28, 29, 30వ తేదీలలో జరుగు అఖిలభారత రైతు కూలీ సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐకే ఎమ్మెస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, పి వై ఎల్ జిల్లా నాయకుడు పోలే బోయిన కిరణ్ అన్నారు, గురువారం మండల కేంద్రంలో గోడపత్రికలు ఆవిష్కరించి మాట్లాడారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారత రైతాంగం పై కార్పొరేట్ అనుకూల,భూస్వాములు అనుకూల దాడులు పరంపరమును కొనసాగిస్తున్నాయి అని అన్నారు, అధికారంలో ఉన్న పాలకవర్గ పార్టీలు వాగ్దానాలు ప్రచారానికి పరిమితమయ్యాయి అని నిరంతర దాడులను బహిర్గతం చేయడం, ప్రజల్లోకి తీసుకెళ్లడం, వాటికి వ్యతిరేకంగా పోరాటం మన కర్తవమని అన్నారు, భారత వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలని,మూడు వ్యవసాయక చట్టాలు రైతులను పెద్ద ఎత్తున వారి జీవనోపాధి నుంచి వేరు చేసి,వారి జీవనాధారాన్ని లాక్కోవాలని లక్ష్యంతో చేయబడ్డాయని అన్నారు .దోచుకునే వారి నుంచి భారతదేశాన్ని విముక్తి చేయాలి అని ఫాసిస్టు నిర్బంధానికి వ్యతిరేకంగా పోరాడాలని. లైంగిక అసమానత, మతమారమైన దాడులు కులం,లైంగిక దురాగాతలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు,గ్రామీణ సంక్షేమపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడాలని.వ్యవసాయ భూమి,ఇళ్ల స్థలాల భూమి, వేతనాలు,ఉపాధి కోసం పోరాడాలని అన్నారు, .అందులో భాగంగానే పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు పోరాటాల కోసం ఖమ్మంలో జాతీయ మహాసభలు జరుపుకుంటున్నాం ఆ మహాసభలకు ప్రజలు రైతులు కార్మికులు విద్యార్థులు మేధావులు పెద్ద ఎత్తున కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాతి బాలరాజు, గ్రిగ్గుల సైదులు, నాగమ్మ, కొమరమ్మా, సునీత, రజిత, తదితరులు పాల్గొన్నారు/

## సీపీఎం మాజీ సర్పంచ్ తుమ్మల సురేష్ కాంగ్రెస్‌లో చేరిక

### మంత్రి పొంగులేటి సమక్షంలో హస్తం గూటికి



**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 17(జనంసాక్షి):**
సీపీఎంకు చెందిన ఖమ్మం రూరల్ మండలం ఎం.వెంకటాయపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తుమ్మల సురేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి సురేష్‌ను పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కలిసి పనిచేయాలని సూచించారు. సురేష్ చేరికతో ఎం.వెంకటాయపాలెంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరుతుందని స్థానిక నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరి హరినాథ్‌బాబు, ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోట వీరభద్రం, ఖమ్మం మార్కెట్ మాజీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, మద్ది వీరారెడ్డి, మద్ది కిషోర్‌రెడ్డి, తల్లంపాడు సర్పంచ్ కుమ్మరి అంబేద్కర్, కాస్నాతండా సర్పంచ్ పాపా నాయక్, ప్రతాపనేని రఘు, గుండు నాగేశ్వరరావు, బుర్ర రాజేష్, సోషల్ మీడియా వారియర్ బద్రిసాయి తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షుడిగా పాలకుర్తి శ్రీకాంత్

**తుంగతుర్తి సెప్టెంబర్ 17 (జనంసాక్షి)**
తెలంగాణ సాంస్కృతిక సారధి ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా పాలకుర్తి శ్రీకాంత్ ఎన్నికయ్యారు గురువారం జరిగిన కార్యవర్గ కమిటీ ఎన్నిక ఎన్నికల్లో తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామానికి చెందిన సాంస్కృతిక సారధి గాయకుడు పాలకుర్తి శ్రీకాంత్ ను రెండవసారి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని సాంస్కృతిక సారధి కళాకారుల సమస్యల పరిష్కారం కోసం సంఘం కృషి చేస్తుందని అన్నారు,ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేడిపల్లి వేణు, గౌరవ అధ్యక్షులుగా వెన్నెల నాగరాజు, ఉపాధ్యక్షులు ఈర్ల సైదులు, కోశాధికారి పాక ఉపేందర్. సహాయ కార్యదర్శి నెమ్మాది స్రవంతి, ప్రచార కార్యదర్శి పోతరాజు శిరీష,గౌరవ సలహాదారులు, కుందమల్ల నాగలక్ష్మి, టీం లీడర్స్, గంట బిక్షపతి, గౌరవ సభ్యులు గద్దం ఉదయ్, మాగి శంకర్, పల్లెల రాము, పల్లెల లక్ష్మణ్, చల్లా లక్ష్మి, మద్దిరాల మంజుల, ములకలపల్లి మల్లమ్మ, సిరిపంగి రాధ, తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమం, పారదర్శక పరిపాలనే ప్రజా పాలన ప్రధాన లక్ష్యం

### అదనపు కలెక్టర్ డా. శ్రీజ

**ఖమ్మం, కార్పొరేషన్, సెప్టెంబర్ 17(జనంసాక్షి):** ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పతాకావిష్కరణ చేశారు. అధికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగించిన పోరాటంలో విజయం సాధించి, ప్రజాస్వామ్య పాలనకు నాంది పలికిన ఈ చారిత్రక రోజును తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా "ప్రజా పాలన దినోత్సవం"గా నిర్వహిస్తోందన్నారు. ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటమే ప్రజా పాలన ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు, వినతులు, అభ్యర్థనలను సానుభూతితో పరిశీలించి, నిబంధనల ప్రకారం పారదర్శకంగా పరిష్కరించడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యతని



అన్నారు. బాధ్యత, పారదర్శకత, జవాబుదారీతనం, సేవాభావంతో పనిచేయాలని, సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పిస్తూ, అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేయాలని తెలిపారు. ప్రజల సంక్షేమం, సుపరిపాలన, సమర్థవంతమైన సేవలందించేందుకు అందరం మరింత అంకితభావంతో పని చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి రాంమూర్తి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## 8వ డివిజన్‌లో వినాయక మండపాల సందర్శన

## ప్రత్యేక పూజలు చేసిన మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్

**ఖమ్మం కార్పొరేషన్, (జనంసాక్షి) :** ఖమ్మం నగరంలోని 8వ డివిజన్ పరిధిలో వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన పలు గణపతి మండపాలను భారాస జిల్లా నాయకుడు, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ నాయకులతో కలిసి మంగళవారం సందర్శించారు. డివిజన్ పరిధిలోని బాలంపేట, వైఎస్సార్ కాలనీ, పువ్వాడ అజయ్ నగర్, ఎల్బీనగర్, గోపాలపురం ప్రాంతాల్లోని మండపాల్లో పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. బాలంపేటలో సాయి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం, గోపాలపురంలో సీతారామస్వామి ఆలయ కమిటీ మండపం, వైఎస్సార్ కాలనీ ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో దాడిదల ఉపేందర్ ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాథులకు ప్రత్యేక పూజలు చేశారు. కొత్త, పాత డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమీపంలో మహిళలు, యువకులు ఏర్పాటు చేసిన మండపాలను సందర్శించి నిర్వాహకులను అభినందించారు. అనంతరం భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నగర యువజన విభాగం మాజీ అధ్యక్షుడు దేవభక్తుని కిశోర్‌బాబు, ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు వాంకుడోత్ సురేశ్ నాయక్, నాయకులు కందాల వీరేందర్‌గౌడ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## యూపీఐ లావాదేవీల పన్నును ఎత్తివేయాలి

## మాస్ లైన్ ఆందోళన

**ఖమ్మం కార్పొరేషన్ , సెప్టెంబర్ 17 (జనంసాక్షి)** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూపీఐ లావాదేవీల పై విధించిన మర్చంట్ డిస్కౌంట్ రేట్ ఉపసమరించుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ ఆధ్వర్యంలో గురువారం నాడు ఖమ్మంలో వైరా రోడ్ లో నిరసన ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో నిరసనగా 40 నిమిషాల పాటు ఆందోళన చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ×ఆవుల వెంకటేశ్వర్లు అశోక్ లు మాట్లాడుతూ×. దేశంలో డిజిటల్ విప్లవానికి మారుపేరుగా నిలిచిన యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్ఫిటీ చెల్లింపులు ఎప్పట్లాగానే సాధారణ ప్రజలకు పూర్తి ఉచితంగా ఉంటాయని భావిస్తున్న నేపథ్యంలో, కేంద్రం అమెరికా ప్రయోజనాల కోసమే పన్నును పద్ధతిని తీసుకొచ్చిందని వారు ఆరోపించారు. సాధారణ ప్రజలకు పూర్తి ఉచితంగా ఉంటాయంటూ వాణిజ్య లావాదేవీల సైతం అతిశల్ప పరిణామం మాత్రమే పన్ను విదిస్తున్నామన్న కేంద్ర ప్రభుత్వ వాదన సరికాదని వారు అన్నారు. వాణిజ్య సంస్థలు ఈ పన్ను పోటును వినియోగదారుల నుండే ముక్కు పిండి వసూలు చేస్తారన్న విషయం కేంద్రానికి తెలియదా అని వారు ప్రశ్నించారు. ఈ చర్య వల్ల అన్ని రకాలుగా 30 వేల కోట్లకు పైగా దేశ ప్రజలపై భారం పడనుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత టాక్స్ చెల్లిస్తున్న ప్రజలు అది ప్రభుత్వానికి ఉపయోగపడకపోగా ప్రభుత్వ ధనాన్ని ఆస్తులని కార్పొరేట్ శక్తులకు రకరకాల పేరిట అప్పజెప్తున్న వైనాన్ని మరవరాద ఈ సందర్భంగా వారు అన్నారు. తక్షణమే ఆన్లైన్ లావాదేవీలపై కేంద్రం విధించిన పనులను ఎత్తివేసి మరింత సరళంగా ఆన్లైన్ చెల్లింపులు జరిగేటట్లు చూడాలని వారు కోరారు. ఇప్పటికే మోడీ పాలనలో అన్ని రకాల ధరలు ఆకాశానంటేయని అన్ని రకాల నిజ వేతనాలు పాతాళానికి పడిపోతున్న ఈ నేపథ్యంలో మరికొంత భారాన్ని వేయటమంటే ములీగ్ నక్కపై తాటిపండు పడ్డ చందమే నాని వారు ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే డిజిటల్ లావాదేవీల పై విధించిన పన్నును ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి ఇమ్మడి వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు రాయల రవికుమార్ జిల్లా నాయకులు ఆజాద్ కే శ్రీను లెనిన్ న్ కొమురయ్య వెంకన్న ధరణి కృష్ణ చందు వెంకటేష్ కోటేశ్వరరావు వెంకటేశ్వర్లు ఉమా శారద సుజాత లింగయ్య కృష్ణయ్య ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పింఛన్ల దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ముగిసింది:ఎంపీడీవో వేద రక్షిత

**కనగల్లు సెప్టెంబర్ 17 (జనంసాక్షి)** ఈనెల 16 వరకే చేయూత పింఛన్ల దరఖాస్తులను స్వీకరించడంతోపాటు ఆన్లైన్ నమోదు బుధవారం సాయంత్రం5 గంటల వరకే ముగిసిందని ఎంపీడీవో ఆవ. వేద రక్షిత తెలిపారు. పింఛన్ల కోసం వచ్చిన దరఖాస్తుల వివరాలను ఆమె వెల్లడిస్తూ మొత్తం 1067 దరఖాస్తులు రాగా అందులో వితంతువుల 383, ఒంటరి మహిళలు 61, దివ్యాంగులు 343, చేనేత 10, గీతా కార్మికులు 270 సంబంధించి ఉన్నట్లు వివరించా రు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పరిశీలన చేయుటకు గాను జిల్లా అధికారులు నియమించిన డిసిగ్నేటెడ్ వెరిఫికేషన్ ఆఫీసర్ చే ఈనెల 25 వరకు ప్రతి ఆన్లైన్ చేసిన దరఖాస్తును క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు విచారణ అధికారికి అందుబాటులో ఉండి పూర్తి సమగ్ర సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.



## ప్రభుత్వ కార్యాలయాలలో

## విమోచన దినోత్సవ సంబరాలు..

**కనగల్లు, సెప్టెంబర్ 17 (జనంసాక్షి)** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని గురువారం ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారికంగా నిర్వహించి మువ్వన్నెల జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రామచంద్రాపురం



గ్రామ సర్పంచ్ అందుగుల సువర్ణ వెంకటేశం జెండా ఆవిష్కరణలో పాల్గొని మాట్లాడుతూ రజాకార్ల నాయకుడు ఖాసీం రిజివి నాయకత్వంలో బందిపోటు ముటాలుగా ఏర్పడి గ్రామాలపై చొరబడి అమాయక ప్రజల ఆస్తులను దోచుకొని ఎదురు తిరిగిన ప్రజలను ఊతకోత కోస్తుంటే ఈ అఘాయిత్యాలను చూడలేక తెలంగాణ సాయు పోరాట యోధులు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా విరోచితంగా చేసిన పోరాటాల ఫలితంగానే 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం కావడానికి ఆనాటి భారత హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎనలేని కృషి చేశాడని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులు భీమిరెడ్డి నరసింహారెడ్డి, రావి నారాయణరెడ్డి, బద్దె ఎల్లయ్య, మల్లు స్వరాజ్యం, ధర్మ బిక్షం లతోపాటు వాళ్లకు వెన్నంటి ఉండి పోరాటాలు చేసిన యోధులకు ఈ సందర్భంగా జోహార్లు అర్పించారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో తహసిల్దార్ పద్మ, ఎంపీడీవో వేద రక్షిత, ఎస్సై రాజీవ్ రెడ్డి, ఎం ఏవో బి అమరేందర్ గౌడ్, డాక్టర్ జి రామకృష్ణ, డాక్టర్ బాబు, విద్యుత్ ఇన్చార్జి ఏఈ సుధాకర్, ఐ బి డి జితేందర్, మండల ఆర్ ఐ లు సునీత, యాదగిరి గ్రామ సచివాలయాలలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

### మర్రిగూడలో బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ

**మర్రిగూడ, సెప్టెంబర్ 17 (జనంసాక్షి)** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్లగొండ జిల్లా మర్రిగూడ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బీజేపీ మర్రిగూడ మండల అధ్యక్షుడు పాత్లావత్ రాజేందర్ నాయక్ నాయకత్వం లో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ విమోచన కోసం పోరాడిన వీరులు, అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. 1948 సెప్టెంబర్ 17 తెలంగాణ, హైదరాబాద్ ప్రాంత చరిత్రలో కీలకమైన రోజని పేర్కొన్నారు. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడంలో ప్రజా ఉద్యమాలు, పోరాటాలు, అనేకమంది త్యాగాలు కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ నాయకత్వంలో జరిగిన ఆపరేషన్ పోలో అనంతరం హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని తెలిపారు. తెలంగాణ చరిత్రను నేటి యువత తెలుసు కోవాల్సిన అవసరం ఉందని, గత తరాల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, జాతీయ సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో గ్యార గోపాల్, పందుల రాములు గౌడ్, వేనేపల్లి శ్రీనివాసరావు, అశోక్ రెడ్డి, రవీందర్ రెడ్డి, జెల్లాకుల సైదులు, గ్యార యాదగిరి, ప్రదీప్ రెడ్డి, పగిళ్ల లింగస్వామి, అంబాల రమేష్, తమ్మడపల్లి ఉపసర్పంచ్ పరమేష్, మొగిలి శివ,కుక్కల వెంకటేష్, వెంకటంపేట శేఖర్, సిలువేరు వెంకటేష్, పంగ యాదయ్య, శ్రీరామ్ లింగస్వామితో పాటు బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# సర్పంచ్ ఎన్నికలకు లక్షలు.. గ్రామ భద్రతకు మాత్రం వెనుకడుగు!

- ఎన్నికకు రూ.40 లక్షలు.. గ్రామ భద్రతకు రూ.2 లక్షలు ఎందుకు కాదు?
- హామీల వర్షం కురిపించిన నేతలు..
- సీసీ కెమెరాల ఏర్పాటుకు మాత్రం వెనకడుగు
- వరుస దొంగతనాలతో ప్రజల్లో ఆందోళన.. భద్రతపై సర్పంచుల నిర్లక్ష్యమా?

**మర్రిగూడ, సెప్టెంబర్ 17 (జనంసాక్షి)**

గ్రామ ప్రజల భద్రతకు అత్యంత కీలకమైన సీసీ కెమెరాల ఏర్పాటుపై స్థానిక పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో దొంగతనాలు, ఇతర నేరాలు జరిగిన తర్వాత నిందితులను గుర్తించడంలో పోలీసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి ప్రధాన కూడలి, ప్రవేశ?నిష్క్రమణ మార్గాల్లో సీసీ కెమెరాలు ఉంటే నేరాల నియంత్రణతో పాటు నిందితులను గుర్తించడం సులభమవుతుందని ప్రజలు చెబుతున్నారు. సర్పంచ్ ఎన్నికల సమయంలో గ్రామాభివృద్ధి, మౌలిక వసతులు, ప్రజల భద్రతకు పెద్దపీట వేస్తామని అభ్యర్థులు హామీలు ఇచ్చారని స్థానికులు గుర్తుచేస్తున్నారు. అయితే ఎన్నికల అనంతరం కనీసం గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు అవసరమైన నిధులు సమకూర్చేందుకు కూడా ముందుకు రావడం లేదని ఆరోపిస్తున్నారు.

**ఎన్నికల్లో లక్షలు.. భద్రతకు మాత్రం వెనుకడుగు?**

స్థానికంగా సర్పంచ్ ఎన్నికల్లో అభ్యర్థులు రూ. 40 లక్షల నుంచి రూ. 2 కోట్ల వరకు ఖర్చు చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదే సమయంలో గ్రామ భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటుకు సుమారు రూ. 2 లక్షలు ఖర్చు చేయడానికి కూడా వెనుకాడటం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు, ప్రస్తుతం కనిపిస్తున్న పరిస్థితులకు పొంతన లేదని విమర్శిస్తున్నారు.

**కెమెరాలు ఉంటే నేరాలపై నిఘా**

సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే దొంగతనాలకు పాల్పడే వ్యక్తుల్లో భయం కలగడంతో పాటు అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా పెట్టేందుకు అవకాశం ఉంటుంది. ఏదైనా నేరం జరిగినప్పుడు సంఘటనా స్థలానికి సంబంధించిన కీలక ఆధారాలు లభించే అవకాశం ఉండటంతో పోలీసుల దర్యాప్తు కూడా వేగవంతం అవుతుంది.

**ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఎప్పుడు?**

ఎన్నికలకు ముందు గ్రామ రూపురేఖలు మారుస్తామని, అభివృద్ధికి సొంతంగా నిధులు వెచ్చిస్తామని హామీలు ఇచ్చిన పాలకులు.. ఇప్పుడు ప్రజల కనీస భద్రతకు అవసరమైన సీసీ కెమెరాల ఏర్పాటుపై ఎందుకు స్పందించడం లేదని గ్రామస్తులు నిలదీస్తున్నారు. ఎన్నికల్లో పెట్టిన ఖర్చుతో పోలిస్తే గ్రామ భద్రత కోసం అవసరమైన మొత్తం పెద్దది కాదని, ఇప్పటికైనా సర్పంచులు ముందుకొచ్చి గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## ఆర్థిక సాయం అందజేత

### బిజెపి కార్యవర్గ సభ్యులు ఏలే చంద్రశేఖర్

**వలిగొండ, సెప్టెంబర్ 17 (జనంసాక్షి )**

మండలంలో ని టేకుల సోమారం గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త కీర్తి వెంకటేశం ఇటీవల మరణించడంతో విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలే చంద్రశేఖర్ గురువారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి 10 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందజేశారు...ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బందారపు లింగస్వామి,మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్,రాచకొండ కృష్ణ, బచ్చు శ్రీనివాస్,మైసొల్ల రామ నర్సు,పోలు నాగయ్య,గజ్జెల అమరేందర్, మహేష్,బూత్ అధ్యక్షుడు వెంకట రెడ్డి,నవీన్ రెడ్డి రంజిత్ రెడ్డి, అంబరీష తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంపోడులో వైభవంగా భ్రమరాంబ దేవి మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవం



**గుర్రంపోడు: సెప్టెంబర్ 17 (జనంసాక్షి)**

గుర్రంపోడు మండల కేంద్రంలో భ్రమరాంబ దేవి, గొల్ల కేతమ్మ సమేత మల్లికార్జున స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గురువారం ఆలయ వ్యవస్థాపకులు శగా అశోక్ స్వామి ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. కల్యాణం అనంతరం అగ్ని గుండాలు సదుర పట్నము నిర్వహించారు,భక్తులకు భారీ ఎత్తున తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం చేపట్టారు.?ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు శగా అశోక్ స్వామి మాట్లాడుతూ... లోక కల్యాణార్థం, గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఈ కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరిపై భ్రమరాంబికా దేవి, గొల్ల కేతమ్మ సమేత మల్లికార్జున స్వామి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. భక్తుల సహకారంతోనే ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఇంత ఘనంగా జరిగాయని ఆయన పేర్కొన్నారు.ఈ మహోత్సవంలో మండల పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవిరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు



**సూర్యాపేట (జనంసాక్షి):**

జిల్లా కేంద్రంలోని స్వర్ణకారుల వీధిలో విశ్వకర్మ జయంతి సందర్భంగా పోతులూరి బ్రహ్మేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు,విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంను పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు ఆకారపు పరిపూర్ణాచారి మాట్లాడుతూ విరాట్ విశ్వకర్మ అనునిత్యం పూజ్యనీయుడని అన్నారు.చేతి వృత్తుల వారికి ఆదిదేవుడిగా విశ్వకర్మ పూజలు అందుకుంటున్నారని అన్నారు.విశ్వకర్మ జయంతి ఉత్సవాలను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.స్వామి వారి విగ్రహం ఏర్పాటు చేసి పూజించినట్లు తెలిపారు.ప్రత్యేక పూజలు, హోమం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు దామోదరచారి, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు నరసింహచారి, కోశాధికారి గుంటూరు శంకర్, నాయకులు బాణాల బ్రహ్మం, తొగటి మురళీ,నారాయణదాసు రామచారి, కిరణ్, లక్ష్మణ్, వెంకటాచారి, బాణాల శ్రీనివాస్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**చింతలపాలెం (జనంసాక్షి)**

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా, చింతలపాలెం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ బి.రామకృష్ణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు.ఈ కార్యక్ర మంలో ఆర్ఐ ఆత్రేయ,సీనియర్ అసిస్టెంట్ రంగారావు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**కేసీఆర్ నిర్ణయంతోనే తండాలకు స్వయంపాలన ప్రజాప్రతినిధులు**

**సీతయ్య తండాలో కృతజ్ఞతా కార్యక్రమం**



**మాడుగులపల్లి సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**

గిరిజన తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా గుర్తించి, గిరిజనులకు స్వయంపాలన అధికారాన్ని అందించిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రుణం తీర్చుకోలేనిదని సీతయ్య తండా గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు అన్నారు. గురువారం మాడుగులపల్లి మండల పరిధిలోని సీతయ్య తండా గ్రామంలో కేసీఆర్ చిత్రపటానికి నాయకులు పాలతో అభిషేకం చేసి తమ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు రాయరపు వెంకన్న మాట్లాడుతూ, దశాబ్దాల తరబడి పాలనకు దూరంగా ఉన్న గిరిజన తండాలను ప్రత్యేక పంచాయతీలుగా మార్చడం ద్వారా మా తండాలో మా పాలన అనే కల సాకారమైంద న్నారు. పంచాయతీలుగా ఏర్పడటం వల్ల నేరుగా నిధులు సమకూరి రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి ప్రాథమిక మౌలిక వసతులు అభివృద్ధి చెందాయని, గిరిజనుల ఆత్మగౌరవం పెరిగిందని పేర్కొన్నారు కేసీఆర్ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం వల్లనే తండాల్లో ప్రజాప్రాతినిధ్యం పెరిగి గిరిజన గ్రామాలు అభివృద్ధి దిశగా పయనిస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు రాయురపు వెంకన్న, సంకష్ కుమార్, రంజిత్ కుమార్, చుకరాయిల నాయకులు నరేందర్, శ్రీను, నాగి, మంగా, జాను, ఇవా సామిలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సూర్యాపేట బంద్‌కు రైల్వే సాధన సమితి సంపూర్ణ మద్దతు

### సామాన్య రైలు, బుల్లెట్ రైలు కోసం ఉమ్మడి పోరాటం




**సూర్యాపేట (జనంసాక్షి):**

సూర్యాపేటకు బుల్లెట్ రైలు సాధన కోసం ఉద్యమిస్తున్న నాయకులు నేడు పిలుపునిచ్చిన సూర్యాపేట పట్టణ బంద్‌కు రైల్వే సాధన సమితి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. బంద్‌కు కేవలం సంఘీభావం తెలియజేయడమే కాకుండా క్రియాశీలంగా పాల్గొనాలని నిర్ణయించినట్లు సమితి కన్వీనర్ దేగల జనార్ధన్, కో కన్వీనర్ రాచూరు ప్రతాప్ తెలిపారు. గురువారం సూర్యాపేటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గౌరవ సలహాదారు లింగంపల్లి భద్రయ్య, కన్వీనింగ్ కమిటీ సభ్యులు నల్లపాటి అప్పారావు, అక్కినేపల్లి రాముతో కలిసి వారు మాట్లాడారు.సూర్యాపేటకు సామాన్య రైలును సాధించడమే తమ సమితి తొలి ప్రాధాన్యతని, బుల్లెట్ రైలు కోసం ఉద్యమిస్తున్న నాయకులు బుల్లెట్ రైలుకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. అయితే రెండు ఉద్యమాల అంతిమ లక్ష్యం సూర్యాపేటకు రైల్వే సౌకర్యాన్ని సాధించడమేనని పేర్కొన్నారు. బుల్లెట్ రైలు ఉద్యమ నాయకులు సైతం సామాన్య రైలు కోసం పోరాటానికి సిద్ధంగా ఉన్నందున బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు తెలిపారు.సామాన్య రైలు, బుల్లెట్ రైలు కోసం జరుగుత ున్న రెండు ఉద్యమాలను సూర్యాపేట ప్రజలు ఆదరిస్తున్నారని చెప్పారు. రెండు రైళ్లను సాధించాలన్నది ప్రజల ఆకాంక్షగా మారిందని, ఈ లక్ష్యంతో జరుగుతున్న పోరాటాల్లో పరస్పర సహకారం అవసరమని అభిప్రాయ పడ్డారు. ప్రాధాన్యతల్లో తేడాలున్నప్పటికీ సూర్యాపేటకు రైల్వే సౌకర్యం సాధించాలనే ఉమ్మడి లక్ష్యం కోసం కలిసి పనిచేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.సూర్యాపేటకు రైల్వే సౌకర్యం సాధించాలనే ప్రజల ఆకాంక్షను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో ఈ బంద్‌కు ప్రాధాన్యత ఉందని నాయకులు పేర్కొన్నారు. సామాన్య రైలు, బుల్లెట్ రైలు కోసం జరుగుతున్న రెండు ఉద్యమాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. శుక్రవారం జరిగే బంద్‌ను శాంతియుతంగా, స్వచ్ఛందంగా విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# కాలేజీ సమయానికి అనుకూలంగా బస్సులు నడపాలి



**తుంగతుర్తి సెప్టెంబర్ 17 (జనంసాక్షి)**
తుంగతుర్తి కాలేజ్ సమయానికి అనుకూలంగా బస్సులు నడపాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ధర్నా నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరవ పెల్లి, సీతారాంపురం, వెలుగు పల్లి గ్రామాల నుండి ఇంటర్ విద్య కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నామన్నారు, కాలేజీ సమయానికి బస్సులు లేకపోవడంతో ఆటోలను ఆశ్రయించి ఇబ్బందులు పడుతున్నామన్నారు, గతంలో సూర్యాపేట నుండి తుంగతుర్తి కి రెండు బస్సులు రెగ్యులర్ రెగ్యులర్గా నడిచేవని కానీ ఇటీవల ఒక బస్సు మాత్రమే సూర్యాపేట నుండి తుంగతుర్తి కి నడుపుతున్నారని దీనివల్ల అధికారులు బస్సు సమయాన్ని మార్పు చేయడంతో సరైన సమయానికి కాలేజీకి చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నావని అన్నారు, ముఖ్యంగా సాయంత్రం వేళలో మూడు గంటలకే తుంగతుర్తి నుండి సూర్యాపేటకు బస్సు ఉందని ఆ తర్వాత ఆరు గంటలకు తుంగతుర్తి నుండి సూర్యాపేటకు బస్సు ఉండడం వల్ల కాలేజీ అనంతరం ఇంటికి వెళ్లడం ఇబ్బందిగా ఉందని అన్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి అర్వపల్లి నుండి ఉదయం 9 గంటలకు సాయంత్రం తుంగతుర్తి నుండి నాలుగు గంటలకు లేక నాలుగున్నరకు బస్సు నడిచేటట్లు చూడాలని అధికారులను విజ్ఞప్తి చేశారు గతంలో మాదిరిగా బస్సులు నడపాలని కోరారు, ఈ కార్యక్రమంలో కాలేజీ విద్యార్థులు పి, ఇందు, స్పందన, నిహారిక, మేఘన, స్వాతి, అంజలి, సంతోష్, భారత్, పార్థసారథి, ఇందుమతి, తదితరులు పాల్గొన్నారు.



## రైతుల సంక్షేమానికి కృషి చేయాలి

**జాజిరెడ్డిగూడెం మండల సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**
రైతుల సంక్షేమానికి బీ ఎఫ్ ఏ సీ సభ్యులు కృషి చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపల్లి మధుకర్ రెడ్డి కోరారు. తుంగతుర్తి సబ్ డివిజన్ వ్యవసాయ సాంకేతిక రైతుల సలహాల యజమాన్య కమిటీ సభ్యులుగా నియమితులైన మండలంలోని నర్సింగ వెంకటేశ్వర్లు గౌడ్, వజ్జే చిన వీరయ్య, మారం కోటిరెడ్డి లను గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య, జీడి వీరస్వామి, శిగ నజీర్ గౌడ్, నర్సింగ కృష్ణమూర్తి, వల్లపు అంజి, లింగస్వామి, పాలెల్లి సురేష్, నల్లగుంట్ల శ్రీనివాస్, తిరుమలరావు, రెడ్యానాయక్, నిమ్మల కుమార్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విమోచన దినోత్సవంపై కాంగ్రెస్, బిఆర్ఎస్ నాటకాలు

**బిజెపి నాయకులు దూడల బిక్షం గౌడ్, రమణగోని శంకరయ్య**

**చౌటుప్పల్, సెప్టెంబర్ 17(జనంసాక్షి)**
గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని చెప్పి ప్రజలను మోసం చేశాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల బిక్షం గౌడ్, పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య ఆరోపించారు. గురువారం భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వస్తే, నిజాం రజాకార్ల కిరాతక పాలనలో నలిగిపోయిన హైదరాబాద్ సంస్థానానికి అప్పటి కేంద్ర హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 'ఆపరేషన్ పోలో' సైనిక చర్య చేపట్టి 1948 సెప్టెంబర్ 17న నిజమైన స్వాతంత్రం తెచ్చారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్, పోలోజు శ్రీధర్ బాబు, పోలపల్లి లక్ష్మి, రమణగోని దీపిక, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్, రిక్కల సుధాకర్ రెడ్డి, దిండు భాస్కర్, ఆలే చిరంజీవి, గోశిక పురుషోత్తం, నల్ల అంజయ్య, కడారి ఐలయ్య, అమృతం దశరథ, ఉప్పు ఆంజనేయులు, గుండెబోయిన వేణు, చెరుకు శివ, వరగంటి భాను ప్రకాష్, ఊదరి రంగయ్య, ఇటికాల దామోదర్ రెడ్డి, బాతరాజు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

**గరిడేపల్లి, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**
కీతవారిగూడెం గ్రామ శివాలయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదిన వేడుకలు బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా మండల బీజేపీ అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. సాయంత్రం 6 నుండి 7 గంటల వరకు శివాలయంలో సమిష్టిగా దీపాలు వెలిగించి ప్రధానికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చిత్తలూరి సోమయ్య, నర్సింగు నాగసైదులు, మేకపోతుల వీరప్రసాద్, కాంపాటి రాజు, పగిడి రాధాకృష్ణ, అమరగాని వెంకటేశ్వర్లు, మామిడి వెంకటేశ్వర్లు, కీత రమేష్, బంటు అంజి, కోల గోపి తదితర నాయకులు, గ్రామ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో ప్రోటోకాల్ వివాదం

**కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన 4వ డివిజన్ కార్పొరేటర్ రత్నగిరి తారకమ్మ శ్రీనివాస్**

**నల్లగొండ ప్రతినిధి,సెప్టెంబర్ 17,(జనం సాక్షి):**
స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రోటోకాల్, నిబంధనలు పాటించలేదంటూ నల్లగొండ 4వ డివిజన్ కార్పొరేటర్ రత్నగిరి తారకమ్మ శ్రీనివాస్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. 4వ డివిజన్ పరిధిలోని రేషన్ షాప్ నం.17 వద్ద నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి తనను ఆహ్వానించినప్పటికీ, తాను కార్యక్రమ స్థలానికి చేరుకునే సమయానికి పంపిణీ ప్రక్రియ పూర్తయి, సంబంధిత వ్యక్తులు అక్కడి నుంచి వెళ్లిపోయారని కార్పొరేటర్ ఆరోపించారు. కార్డుల పంపిణీకి ఎంపిక చేసిన వ్యక్తి గతంలో మాజీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో కార్డులు పంపిణీ చేసిన వ్యక్తేనని, గత కార్పొరేటర్ ఎన్నికల్లో తనపై పోటీ చేసి ఓడిపోయిన వ్యక్తి అని ఆమె పేర్కొన్నారు. అంతేకాకుండా, సదరు వ్యక్తికి రేషన్ షాప్ డీలర్ గాలి రాములుతో బంధుత్వ సంబంధం ఉన్నట్లు సమాచారం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి 4వ డివిజన్ వార్డ్ ఆఫీసర్ జక్కుల రీబానా సమన్వయం చేసినట్లు తనకు సమాచారం ఉందని కార్పొరేటర్ పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులకు వర్తించే ప్రోటోకాల్, అధికారిక నిబంధనలను పాటించారా లేదా అనే అంశంపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆమె కలెక్టర్‌ను కోరారు. విచారణలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరినట్లు రత్నగిరి తారకమ్మ శ్రీనివాస్ తెలిపారు. ఈ వ్యవహారంపై అధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

## మున్సిపాలిటీలో పన్నుల దోపిడీ - సౌకర్యాలు శూన్యం

**బీసీవై పార్టీ నేత చిలకల శ్రీనివాస్ యాదవ్**




**చౌటుప్పల్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** మున్సిపాలిటీ ప్రజల సమస్యలను పరిష్కరించడం విస్మరించి, పన్నుల వసూలు కేంద్రంగా మారిపోయిందని బీసీవై పార్టీ తెలంగాణ రాష్ట్ర పీఏసీ సభ్యులు డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం ఆయన మాట్లాడుతూ, నిత్యం నిత్యావసర సరుకులపై జీఎస్టీ, ఆస్తి పన్ను, నల్లా పన్ను, చెత్త పన్నుల పేరిట ప్రభుత్వం ప్రజలపై భారం మోపుతున్నప్పటికీ, కనీస మౌలిక వసతులైన రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు, తాగునీరు అందించడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. సామాన్యుడు పన్నులు కట్టడం ఒక్క నెల ఆలస్యమైతే నోటీసులు ఇచ్చి జరిమానాలు వసూలు చేసే అధికారులు, ఏళ్ల తరబడి పనులు ఎగ్గొడుతున్న అధికారులపై ఎందుకు పెనాల్టీలు విధించరని నిలదీశారు. అధికార పార్టీ నేతలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు సహజసిద్ధమైన నాలాలు, ప్రవాహ మార్గాలను ఆక్రమించి కాంక్రీట్ కట్టడాలు నిర్మిస్తున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నాలాలపై అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేసి, బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలని, వసూలైన పన్నులు, వాటి ఖర్చులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ యంత్రాంగం తమ వైఖరి మార్చుకోకపోతే ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయంతో పాటు జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ నాయకులు ఎండీ జావేద్, సర్వైల్ శ్రీనివాస్, ఆడెపు బిక్షపతి, మారుతి వికాస్ యాదవ్, దామ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాయనిగూడెంలో జెండా ఆవిష్కరించిన సర్పంచ్ రామాంజిగౌడ్

**గరిడేపల్లి, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**



రాయనిగూడెం గ్రామ పంచాయతీ ఆవరణలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జెండాను జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు, సర్పంచ్ గుండు రామాంజిగౌడ్ ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల స్వేచ్ఛా ఆకాంక్షలు త్యాగాలు, పోరాట స్ఫూర్తిని స్మరించుకునే పవిత్రమైన రోజు సెప్టెంబర్ 17 అని, స్వేచ్ఛ కోసం పోరాడిన వీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో సమాజ అభివృద్ధి, ప్రజాక్షేమం కోసం ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సునీత, వైస్ ప్రెసిడెంట్ పిడమర్తి నాగరాజు, వార్డు సభ్యులు అమరవరపు కరుణాకర్, అమరవరపు బాబు, గుండు గురవయ్య, అమరారపు పీటర్, అమరారపు రాజు, కాంపాటి రాజు, పిడమర్తి ఈశ్వరమ్మ, గుండు ఉషారాణి, హైస్కూల్ హెడ్మాస్టర్ నాగమణి, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ పద్మ, పల్లె దవాఖాన డాక్టర్ సుష్మి, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## 12వ బెటాలియన్‌లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**నల్లగొండ ప్రతినిధి, సెప్టెంబర్ 17,(జనంసాక్షి):**



ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్నేపర్తిలోని 12వ బెటాలియన్ లో గురువారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ బి. రామకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పాలన అందించడమే ప్రజాపాలన దినోత్సవం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజల సంక్షేమం, భద్రత, అభివృద్ధి కోసం అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు నర్సింగ్ వెంకన్న, కె. మహేందర్, టి. సురేష్ బాబు, డాక్టర్ షర్మిలా దేవి, నితిన్ గౌతమ్, ఏఓ దయాకర్, మినిస్టీరియల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, హోంగార్డులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ప్రజా పాలనతోనే ప్రజా సంక్షేమం సాధ్యం

- ఐటీడీఏ పీవో బి. రాహుల్ ..
- ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం..

అధికారులు, సిబ్బంది సమక్షంలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతం, తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పీవో బి. రాహుల్ మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ అప్పటి హైదరాబాద్ సంస్థానంతో పాటు మరికొన్ని సంస్థానాలు భారతదేశంలో విలీనం కాలేదన్నారు. హైదరాబాద్ సంస్థానం ప్రస్తుత తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలను కలుపుకొని ఉండేదని వివరించారు. సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసేందుకు అప్పటి కేంద్ర హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చేసిన కృషి ఫలించిందన్నారు. 1948 సెప్టెంబర్ 17న నాటి హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో విలీనమైందని, ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కొండలు, కోనల్లో నివసిస్తున్న ఆదివాసీ గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందేలా ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని పీవో సూచించారు. ముఖ్యంగా గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు, అత్యంత వెనుకబడిన గిరిజన తెగల (పీవీటీజీ) కుటుంబాలకు విద్య, వైద్యం, మౌలిక వసతులు, ఉపాధి, ఆర్థిక భద్రతకు సంబంధించిన పథకాలు చేరేలా ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ డీసీ ఆనంద్ కుమార్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి చందన, ఏవో సున్నం రాంబాబు, ఆర్ సీవో గురుకులం అరుణకుమారి, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ వేణు, పీవీటీజీ అధికారి గన్యానాయక్, ఏడీఎంహెచ్ వో సైదులు, డీఎం జీసీసీ రామానందం, మేనేజర్ ఆదినారాయణ, డీఎస్ వో ప్రభాకర్ రావు, స్కౌట్ మాస్టర్ చలపతి, బిక్షతో పాటు ఐటీడీఏలోని వివిధ విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొరంపల్లి బంజర వంతెనకు ముప్పు!

అధికార యంత్రాంగం స్పందించకపోవడం ఆందోళనకరమన్నారు. అంతర్రాష్ట్ర రాకపోకలకు కీలకమైన ఈ ప్రధాన రహదారిపై వంతెనకు సరైన నిర్వహణ లేకపోవడంతో వాహనదారుల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని నాయకులు పేర్కొన్నారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సైతం నిత్యం ప్రయాణించే ఈ మార్గంలోనే ఇలాంటి ప్రమాదకర పరిస్థితులు నెలకొనడం దురదృష్టకరమన్నారు. వంతెనకు వెంటనే మరమ్మతులు చేయకపోతే భవిష్యత్తులో మరింత ప్రమాదకర పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్, జాతీయ రహదారుల అధికారులు తక్షణమే స్పందించి వంతెనకు నాణ్యమైన మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రహదారుల దిగ్బంధనం చేపడతామని నాయకులు హెచ్చరించారు.



## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

చౌటుప్పల్ సెప్టెంబర్ 16(జనం సాక్షి)

మండలం పరిధిలోని అంకిరెడ్డిగూడెం గ్రామంలో గురువారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వలందాస్ మహేష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి గంగాపురం పాండుగౌడ్, బత్తుల అనూష మహేష్ గౌడ్, పాలం వెంకటేశం గౌడ్, ముద్దం లింగస్వామి గౌడ్, దొడ్డ అందాలు, సెట్టయ్య గౌడ్, దండుగల వెంకటేశం, దశరథ, నల్ల జయప్రద, సప్పిడి కల్పన, అండాలు, శ్రీధర్ రెడ్డి, కృష్ణయ్య, మహేందర్, జంగయ్య, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# 27 మందికి రూ. 9.19 లక్షల చెక్కుల పంపిణీ

జాజిరెడ్డిగూడెం మండలం (జనంసాక్షి):

జాజిరెడ్డిగూడెం మండలానికి సంబంధించిన వివిధ గ్రామాల కు చెందిన 27 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.9,19,500 విలువ చేసే చెక్కులను గురువారం అర్వపల్లి లో కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపల్లి మధుకర్ రెడ్డి, డిసిసి కార్యదర్శులు ఇందుర్తి వెంకటరెడ్డి, వేల్పుల రమేష్, దాసరి సోమయ్య, శిగ నజీర్ గౌడ్, మండల కో-ఆర్డినేటర్ జీడి వీరస్వామి, మాజీ జెడ్పిటిసి కొరపిడత అవిలయ్య, జలంధర్, సర్పంచులు విద్యాసాగర్, కృష్ణ నాయక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణమూర్తి, లింగస్వామి, అంజి, మాజీ సర్పంచ్ సురేష్, నర్సింగ వెంకటేశ్వర్లు గౌడ్, వజ్జె చినవీరయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఆదిదేవుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



సూర్యాపేట (జనంసాక్షి):

అన్నిదానాల్లో అన్నదానం మిన్న అని సూర్యాపేట మున్సిపాలిటీ 36వ వార్డు కౌన్సిలర్ మన్సూర్ బీ, ఫారుక్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని 36వ వార్డు శ్రీనివాస కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు పదవ వార్షికోత్సవం సందర్భంగా నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద సతీష్ రెడ్డి మౌనిక, అమిరెడ్డి వెంకట్రామిరెడ్డి కవిత, ధరావత్ లక్ష్మణుడు మల్లిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గణపతి నవరాత్రోత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు.ఆదిదేవుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు పిన్ని శ్రీను, కార్యదర్శి సిరికొండ నాగయ్య, శ్రీనివాస్ రెడ్డి, మురళీ, ప్రసాద్, మహేష్, నాగేశ్వరరావు, శ్రీనివాస్, నాయకులు, కమిటీ సభ్యులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన గిరిజనులు

నూతనకల్ సెప్టెంబర్ 17(జనంసాక్షి)

మండల పరిధిలోనిసోమ్లాతండా బక్కహేమ్లాతండా టిక్యాతండా కొత్తతండా దిర్శనపల్లి తండా గుగులోతుతండా (మాచనపల్లి) గ్రామ పంచాయతీలలో సెప్టెంబర్ 17 గురువారం నాడు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిత్రపటానికి గిరిజన ప్రజలు,పార్టీ శ్రేణులు పాలాభిషేకం చేశారు.గిరిజన తండాలను, గూడా లను ఆవాస గ్రామాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనులకు 6% నుండి 10% వరకు రిజర్వేషన్లు పెంచి నేటికీ నాలుగు సంవత్సరములు పూర్తయిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ ఆదేశానుసారం గిరిజన తండాలలో గిరిజనులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గిరిజన రిజర్వేషన్లను 6% శాతం నుంచి 10% శాతానికి పెంచుతూ కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల గిరిజన యువతకు విద్య,ఉపాధి, ఉద్యోగ రంగాల్లో మరిన్ని అవకాశాలకు మార్గం చూపింది అదేవిధంగా మా తండాలో మా రాజ్యం అనే గిరిజనుల చిరకాల ఆకాంక్షను సాకారం చేస్తూ 3146 తండాలను, గుడాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ దే అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ కనకటి వెంకన్న మాజీ జెడ్పిటిసి నర్సింగ్ నాయక్ చుడి లింగారెడ్డి సర్పంచ్ లు గుగులోతు కోటేష్ నాయక్ గాజ్జల లింగరాజు యాదవ్ జటంగి సరిత కృష్ణ యాదవ్ చురుకంటి మధుసూదన్ రెడ్డి మహేశ్వరం మల్లికార్జున్ బిఆర్ఎస్ నాయకులు బత్తుల విద్యాసాగర్ రేసు వెంకటేశ్వర్లు బత్తుల విజయ్ ఉప్పుల వీరు యాదవ్ గ్రామశాఖ అధ్యక్షులు వెంకన్న నాయక్ మూడు నెహ్రూనాయక్ కోటియా నాయక్ హనుమంతు నాయక్ గంగరాబోయిన వెంకన్న నాగు నాయక్ వస్రంనాయక్ పాండు నాయక్ హుస్సేన్ నాయక్ పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

### ప్రతి గ్రామం, ప్రతి వార్డులో ఆన్‌లైన్ హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలి

### ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య

సూర్యాపేట (జనంసాక్షి):



నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు వారి ఉపాధి అవకాశాలను మరింత విస్తృతం చేయాలనే లక్ష్యంతో ఈ నెల 19న కోదాడ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ సీసీఆర్ విద్యానిలయంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకునేలా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విస్తృతంగా కృషి చేయాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య పిలుపునిచ్చారు.గురువారం జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో సూర్యాపేట నియోజకవర్గం పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వారు మాట్లాడారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ మెగా జాబ్ మేళాకు సూర్యాపేట నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యేలా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.సూర్యాపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డులో ప్రత్యేక ఆన్‌లైన్ హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసి, నిరుద్యోగ యువతకు జాబ్ మేళాకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందించాలని అన్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, ఉద్యోగాల వివరాలు, అర్హతలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ తదితర అంశాల్లో యువతకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు.యువతకు ఉద్యోగం లభించడం వారి కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడమే కాకుండా, సమాజంలో వారికి భవిష్యత్తుపై భరోసాను కల్పిస్తుందని పేర్కొన్నారు.సూర్యాపేట నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళాలో పాల్గొని అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా వార్డు స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు సమన్వయంతో ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు.



# హోటళ్లలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

### నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవు

### ఫుడ్ సేఫ్టీ యాద్రాద్రి జిల్లా ఇంచార్జ్

ఆత్మకూరు (ఎం) జనంసాక్షి

మండల కేంద్రం లో ని పలు హోటళ్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ శివశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు, ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, నిల్వ విధానాలను పరిశీలించారు. హోటల్ నిర్వాహకులకు నిబంధనలు పాటిస్తూ వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఆహార పదార్థాలను సేకరించి ల్యాబ్ కు పంపడం జరిగింది. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## హాలియాలో ఘనంగా విశ్వకర్మ జయంతి

**హాలియా పురవీధుల్లో బైకు ర్యాలీ**

**హాలియా, జనం సాక్షి సెప్టెంబర్ 17:**
విశ్వకర్మ జయంతి మహా యజ్ఞం సందర్భంగా హాలియా విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయంలో జండా ఆవిష్కరణ మరియు విశ్వకర్మ మహా యజ్ఞం ఘనంగా నిర్వహించబడింది. అంతకు హాలియా బైకు ర్యాలీ నిర్వహించి దేవాలయ నందు జండా ఆవిష్కరించారు దేవాలయ నందు మా అన్న ప్రసాద వితరణ గావించారు .ఈ కార్యక్రమంలో కార్పెంటర్ యూనియన్ అధ్యక్షుడు కాతోజు ఎల్లయ్య చారి, దేవాలయ చైర్మన్ చెన్నోజు మోహనా చారి, గోల్డ్ షాప్ యూనియన్ అధ్యక్షుడు కటకం మురలాచారి, గౌరవ అధ్యక్షులు కటకం శంభాయ చారి, గంటి సాగరా చారి, శ్రీనివాసచారి, కంచోదు కృష్ణమాచారి. ఈ ర్యాలీలో పోలోజు శంకరాచారి, పరిపూర్ణాచారి, ధొడోజు యాదగిరి చారి, తారక బ్రహ్మాచారి, బ్రహ్మాచారి శ్రీనివాసచారి, ద్రోణాచారి, లక్ష్మణాచారి, అంజయ్య చారి, శివచారి, కోటయ్య చారి, నరేష్ చారి, సత్యనారాయణ చారి, వెంకటాచారి, శంకరాచారి, శ్రీనివాసచారి, గోవిందయ్య చారి, యుగంధర్ చారి, ధర్మచారి, గణేష్ చారి, కృష్ణ చారి, ఆంజనేయ చారి, నాగ చారి, కొండల చారి, బ్రహ్మాచారి, రాజశేఖర్ చారి, మహేంద్ర చారి, లక్ష్మయ్య చారి, గొట్టిముక్కల నరసింహాచార్యులు, రాంబాబు చారి, మల్లయ్య చారి, రాజేష్ చారి, సాయి చారి, ప్రేమ్ కుమార్, నిఖిల్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా 78వ తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు భూతరాజు భరత్ కుమార్ స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో.జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం ఎందరో అమరులు ఈ నేల కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలారని వారందరినీ తప్పక స్మరించుకోవాలని ఆపరేషన్ పోలో ద్వారా సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం మెడలు వంచి విముక్తి కలిగించి మహారాష్ట్ర కర్ణాటకలో విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడంలేదని కనీసం సెలవు కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం బాధాకరమని తెలంగాణ నేల కోసం ప్రాణాలు వీరుల చరిత్రను ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సున్నపూల పద్మావతి, జిల్లా కౌన్సిల్ సభ్యులు జంగిటి మల్లేష్ యాదవ్, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వరికుప్పల వెంకటయ్య, యువమోర్చా రాష్ట్ర నాయకులు నెల్లికంటి గోపి, యువమోర్చ మండల అధ్యక్షులు గణేష్ యాదవ్, ఉపాధ్యక్షులు విజయ్ నాయక్, స్వామి నాయక్, చందు నాయక్, చంటి, యువమోర్చా కార్యకర్తలు ఉదయ్, వేణు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.







## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**చింతలపాలెం (జనంసాక్షి)**
తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా గురువారం దొండపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో చైర్మన్ కలగొట్ల కోటిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ కలగొట్ల రాంరెడ్డి,డైరెక్టర్ లు మల్లెల వెంకటరెడ్డి, మధిర వెంకటేశ్వర రెడ్డి,గ్రామ పెద్దలు గోపిరెడ్డి పుల్లారెడ్డి,చింత్రియాల రవీందర్, సోమ్లా,కలగొట్ల రాజశేఖర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



**తిరుమలగిరి (సాగర్), సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**
తిరుమలగిరి సాగర్ మండలంలో ప్రజాపాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వీరశేఖర్ జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రాంతం నిజాం పాలన నుంచి విముక్తి పొంది , భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకోవాలని అన్నారు. ఎందరో పోరాటయోధుల త్యాగాలు, ప్రజా పోరాటాల ఫలితంగానే తెలంగాణ విముక్తి సాధ్యమైందని పేర్కొన్నారు. వారి త్యాగాల స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**గరిడేపల్లి, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**
కొండాయిగూడెం గ్రామ పంచాయతీలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సర్పంచ్ కందుల మంగమ్మ కోటిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్ 19న కోదాడలో జరుగనున్న మహా జాబ్ మేళాకు గ్రామంలోని నిరుద్యోగ యువతీ యువకులు తప్పకుండా హాజరు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి నరేష్, ఉప సర్పంచ్ శిరీష మోహన్ రెడ్డి, వార్డు సభ్యులు అంబటి మోహన్ రెడ్డి, మాతంగి ప్రశాంత్, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పోచంపల్లిలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**
సృష్టికి మూలకర్త, దేవ శిల్పి అయిన భగవాన్ విశ్వకర్మ జన్మదినాన్ని పురస్కరించుకుని విశ్వకర్మ జయంతి వేడుకలను గురువారం పట్టణంలోని శ్రీ మహామ్మాయి దేవి ఆలయంలో విశ్వ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం పురపాలక వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు రైతు సోదరులు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలి

**గణనాథుని పూజలో పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్ రెడ్డి**

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని 3వ వార్డుకు చెందిన తిరుమలా నగర్ కాలనీలో కొలువైన విఘ్నేశ్వర స్వామి ఆలయం వద్ద నిర్వహించిన గణనాథుని పూజా కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్ రెడ్డి దంపతులు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మహా గణనాథుడి దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. భగవంతుడు తమకు ప్రసాదించిన కొద్దిలో సేవా కార్యక్రమాల్లో ముందుంటామన్నారు. ఈ సందర్భంగా తిరుమల నగర్ సహకార సంఘం కొండమల్లేపల్లి అధ్యక్షులు చిన మారయ్య, ఉపాధ్యక్షులు మినా రెడ్డి, ముఖ్య సలహాదారులు నీలా లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి ఆకుతోట లక్ష్మీనారాయణ, ట్రెజరర్ కామిశెట్టి శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి, వార్డు సభ్యులు ముచర్ల కరుణాకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తేరా సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్, యాదయ్య తదితరులు మేకల రాజేందర్ రెడ్డి దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ పూజా కార్యక్రమంలో కాలనీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్దఎత్తులో పాల్గొన్నారు.



## తండాల రూపురేఖలు మార్చిన ఘనత కేసీఆర్ దే

**◆మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్**

**తిరుమలగిరి (సాగర్) సెప్టెంబరు 17 (జనంసాక్షి):**
గిరిజన తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం ద్వారా తండాల రూపురేఖలను మార్చిన ఘనత కేసీఆర్ దేనని నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యుడు నోముల భగత్ కుమార్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని రంగుండ్ల గ్రామంలో తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడంతో పాటు గిరిజన రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచినందుకు కృతజ్ఞతగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా భగత్ కుమార్ మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి, ఆత్మగౌరవం కోసం కేసీఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. రాష్ట్రంలో 3,146



తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం . పోడు భూములపై హక్కులు కల్పించడం, విద్య, ఉపాధి, పారిశ్రామిక రంగాల్లో అవకాశాలు కల్పించడం, గిరిజన బిడ్డలు ఆత్మగౌరవంతో జీవించేందుకు ఆత్మగౌరవ భవనాల నిర్మాణం వంటి కార్యక్రమాలను చేపట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు.గిరిజనుల సమగ్ర అభివృద్ధి, ఆత్మగౌరవమే లక్ష్యంగా కేసీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని భగత్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పిడిగం నాగయ్య ముదిరాజ్, బాణావత్ బాబూరావు నాయక్, కేతావత్ బిక్ష నాయక్, కొట్య నాయక్, మేకపోతుల కార్తీక్, పోతుగంటి తిరుమల్, వీరబోయిన మల్లికార్జున్, ఆంగోత్ పకీర, ఆంగోత్ స్వామి, చవ్వ నాసర్‌రెడ్డి, ఆంగోత్ బాబురావు నాయక్, ధరావత్ స్వామి, ధరావత్ మంగ్య, ఆంగోత్ హనుమ, ఆంగోత్ మాంగ్యా, ఆంగోత్ రాజు, ఆంగోత్ మహేష్, పల్లె నరేష్, పోలేపల్లి సత్యం, ఆంగోత్ శీను, రాచమల్ల భరత్, బోడ రవి, బిక్షం రెడ్డి, పాశం భాస్కర్‌రెడ్డి, బుర్రి జాన్‌రెడ్డి, సూర నాయక్, రాములు నాయక్, రెడ్యా, హామిలి, కమిలి, విజయ తదితర నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 22 ఏ జాబితా నుండి రైతుల పట్టా భూములను తొలగించాలి

### అడ్వకేట్ కమతం నాగార్జున



**మేళ్లచెరువు జనంసాక్షి :**
మైహోమ్ సిమెంట్స్ అక్రమాలపై అసెంబ్లీలో సీఎం ప్రస్తావించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన రైతులు మైహోమ్ రామేశ్వరరావు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్.మేళ్లచెరువు భూభారతి 22ఏ జాబితా నుండి రైతుల పట్టా భూములను తొలగించాలని బాధితుల తరఫున అడ్వకేట్ కమతం నాగార్జున డిమాండ్ చేశారు. మేళ్లచెరువులో మైహోమ్ సిమెంట్స్ భూకబ్జాలపై అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ అడ్వకేట్ కమతం నాగార్జున మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేళ్లచెరువు రెవిన్యూ సర్వేనెంబర్ 1057లో 185మంది రైతులకు సంబంధించిన 220 ఎకరాల పట్టా భూమిని భూభారతి 22ఏ నిషేధిత జాబితాలో చేర్చారని పేర్కొన్నారు సమస్యను పరిష్కరించాలని గత 5 నెలలుగా పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. మైహోమ్ సిమెంట్స్ అక్రమంగా కబ్జాచేసిన భూదాన్ భూములను, సీలింగ్ భూములను నిషేధిత జాబితాలో పెట్టకుండా రైతుల పట్టా భూములను 22 ఏ జాబితాలో పెట్టి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకైనా ఇప్పటికైనా మేళ్లచెరువులో మైహోం రామేశ్వరరావు భూకబ్జాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మైహోమ్ సిమెంట్స్ కబ్జా చేసిన భూధాన్ భూములను సీలింగ్ భూములను ప్రభుత్వ భూములను భూభారతిలో చేర్చి రైతుల పట్టా భూములను నిషేధిత జాబితాలో చేర్చడంపై విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల భూములను నిషేధిత జాబితాలో చేర్చి మైహోం సిమెంట్స్ పరిశ్రమకు ప్రయోజనం చేకూర్చేలా వ్యవహరించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మేళ్లచెరువులో మైహోమ్ సిమెంట్ భూకబ్జాలపై విచారణ కమిటీ ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా నాగార్జున డిమాండ్ చేశారు.



## సర్వే నంబర్ 52 భూ సమస్యను పరిష్కరించాలి

### జాయింట్ కలెక్టర్‌కు తెలంగాణ రైతు సంఘం వినతి

**చింతలపాలెం(జనంసాక్షి)**
చింతలపాలెం మండలం వజినేపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 52 భూములకు సంబంధించిన సమస్యను తక్షణమే పరిష్కరించి పట్టాదారులకు న్యాయం చేయాలని కోరుతూ మంగళవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా జాయింట్ కలెక్టర్ బి.హరిసింగ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ వజినేపల్లి,నెమలిపురి గ్రామాల మధ్య భూముల సరిహద్దు వివాదం కారణంగా సర్వే నంబర్ 52 లో పట్టాలు పొందిన రైతులు అనేక సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రెవెన్యూ,అటవీ శాఖల మధ్య నెలకొన్న వివాదాన్ని రైతులపై మోపడం సరికా దన్నారు.గతంలో ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన భూములను సాగు చేసుకుంటు న్న రైతులకు నూతన పట్టాదారు పాస్ బుకులు,భూ రికార్డుల నమోదులో సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు.ఈ విషయంపై గతంలో కూడా అధికారులు సర్వేలు నిర్వహించి నప్పటికీ సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదని పేర్కొన్నారు.వజినేపల్లి సర్వే నంబర్ 52 కు సంబంధించిన భూముల సమస్యపై గతంలోనూ అనేక సార్లు రైతులు అధికారులను కలిసిన నేటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు.సరిహద్దు వివాదం పరిష్కారం కాకపోవడంతో కొత్త పాస్‌బుక్కుల జారీ నిలిచిపోయిం దని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా జాయింట్ కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి,క్షేత్రస్థాయిలో సర్వే చేయించి సర్వే నంబర్ 52 భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపా లని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో నెమలిపురి,వజినేపల్లి గ్రామ రైతులు కొండవీటి విజయకుమార్, ముకుంద,రమేష్ బాబు,వీరమల్ల కిషోర్, స్వామిని,తులసి,బడే వెంకటేశ్వరరావు, ధరావత్ కోమటి,బానావత్ వెంకటేశ్వ ర్లు తదితరులు పాల్గొన్నారు.



## జాజిరెడ్డిగూడెంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు జాతీయ జెండా ఆవిష్కరణ..

### స్వచ్ఛత ప్రతిజ్ఞ చేసిన గ్రామ ప్రజలు

జాజిరెడ్డిగూడెం మండల **(జనంసాక్షి):**
తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జాజిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ బింగి కృష్ణమూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. స్వచ్ఛ భారత్ మిషన్?గ్రామీణ్, స్వచ్ఛ తెలంగాణ కార్యక్రమాల్లో భాగంగా గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు గ్రామపంచాయతీ సిబ్బందితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. పరిశుభ్రత పట్ల ప్రతి ఒక్కరూ నిబద్ధతతో ఉండాలని, స్వచ్ఛత కోసం సంవత్సరానికి 100 గంటలు అంటే వారానికి రెండు గంటలు స్వచ్ఛందంగా కేటాయించాలని, పరిసరాల్లో చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని, ఇళ్లు, పరిసరాలు, గ్రామం, కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ చొరవ తీసుకోవాలని స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు.
ఈ కార్యక్రమంలో కార్యదర్శి అశోక్, బిల్ కలెక్టర్ మాగి నాగయ్య, వివిధ శాఖలకు చెందిన అధికారులు,వార్డు సభ్యులు బొల్లం సైదులు, మండల ప్రవీణ్, ఎల్మకంటి యాదగిరి, నోముల స్వాతి, నర్సమ్మ, యాదగిరి, సత్తయ్య, లింగయ్య, కొమురెల్లి, రాంప్రసాద్, రేగటి సురేష్, కోటమర్తి వెంకన్న, ఆశా వర్కర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

### అర్వపల్లిలో ఘనంగా 'తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ' వేడుకలు



జాజిరెడ్డిగూడెం మండల **(జనంసాక్షి):** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని జాజిరెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పల్లపు ఝాన్సీ గురువారం జాతీయ జెండాను ఎగరవేసి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో అర్వపల్లి గ్రామ సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, వివిధ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### బావిలోపడి మృతి చెందిన శోభ కుటుంబానికి ఆర్థికసాయం



జాజిరెడ్డిగూడెం మండల **(జనంసాక్షి):** జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన చింతల సైదులు కుమార్తె నల్ల మేకల శోభ ఇటీవల ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందింది. గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపల్లి మధుకర్ రెడ్డి శోభ కుటుంబీకులను పరామర్శించి, రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య, జీడి పోతున్న సోమయ్య నర్సింగ వెంకటేశ్వర్లు, నర్సింగ కృష్ణమూర్తి, శిగ నసీర్ గౌడ్, జలంధర్, పాపయ్య, వెంకన్న, వెంకట్ రెడ్డి, సురేష్, సైదులు, శేఖర్, కిరణ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు ఉన్నారు.

### అర్వపల్లిలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

జాజిరెడ్డిగూడెం మండల **(జనంసాక్షి):**
అర్వపల్లి కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో గురువారం ప్రజాపాలన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ భాషపాక శ్రీకాంత్ జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలోప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## అర్వపల్లిలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుల వారోత్సవాల ముగింపు

రాజారెడ్డిగూడెం మండల **(జనంసాక్షి):**
భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ అర్వపల్లి మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాటయోధుల వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని గురువారం ఎం సీ పీ ఐ యూ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయుధ పోరాటంలో అమరులైన అమరవీరులతో పాటు కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంసీపీఐయు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న మాట్లాడుతూ ఆనాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమి, భుక్తి, పీడిత ప్రజల విముక్తి కోసం విప్లవ వీరులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని అన్నారు. నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఎర్రజెండా నాయకత్వంలో సాగిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. కామ్రేడ్ బి.ఎన్.రెడ్డి, మద్దికాయల ఓంకార్, లక్ష్మక్క, దేవులపల్లి వెంకటేశ్వరరావు, దాసు, ఏషబోయిన ఎల్లప్ప, బొడ్డు గంగులు, వర్దెల్లి బుచ్చిరాములు, జీవరత్నం, పగిడిమర్రి జాను, ఉప్పల మలుసూరు, తొట్ల మలుసూరు, ఈదురు నరసయ్య, ఈదురు వెంకటమ్మ, వేముల వెంకయ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలకంగా పోరాడారని తెలిపారు. వారి త్యాగాలను నేటి తరాలు స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఆనాటి పోరాటంలో నాయకత్వం వహించిన యోధులు భూ పోరాటాలు నిర్వహించి పేదలకు భూమిని అందించేందుకు కృషి చేశారని, సుమారు 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిన చరిత్ర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఉందని వెంకన్న పేర్కొన్నారు. సుమారు 4,500 మంది అమరులైన ఈ పోరాటంలో 3,000 గ్రామాల్లో గ్రామ రాజ్యాలు ఏర్పడి, దున్నేవానికి భూమి కావాలనే నినాదం బలంగా వినిపించిందన్నారు.అమరుల త్యాగాలు వృథా కాకుండా వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయు మండల నాయకులు వేముల పెద్ద నరసయ్య, దాసు, మహేష్, వెంకన్న, వీరమల్లు, మల్లేష్, గణేష్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

### లోయపల్లి పాఠశాలకు 10వేల విలువ చేసే వస్తువు బహుకరణ



జాజిరెడ్డిగూడెం మండల **(జనంసాక్షి):** జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని లోయపల్లి ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన తాడూరి ప్రవీణ్ కుమార్ చారి జ్ఞాపకార్థం ఆయన తల్లిదండ్రులు తాడూరి వైకుంఠచారి -రాంబాయి దంపతులు గురువారం రూ. 10వేలు విలువ చేసే బీరువాను బహుకరించారు. దాత వైకుంఠ చారి ప్రస్తుతం సూర్యాపేటలో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంట ఎల్లయ్య, ఉపాధ్యాయుడు కె.లింగయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

### అర్వపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజాపాల దినోత్సవం వేడుకలు

జాజిరెడ్డిగూడెం మండల **(జనంసాక్షి):** అర్వపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్ జాతీయ జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో నవీనరెడ్డి, ఉప సర్పంచ్ మామిడి శ్రీనివాస్, మహారాజు, సైదులు, సా?యిని యాగానందం, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మండల సమావేశంలో సర్పంచుల నిరసన

# అధికారుల తీరుపై ఆగ్రహం

◆ప్రత్యేక అధికారి సాహితి అధ్యక్షతన మండల స్థాయి సమీక్షా సమావేశం
◆ముందు వరుసలో సర్పంచ్ భర్త పెత్తనం పట్టింపు లేని అధికారులు
◆విద్యుత్, సంక్షేమ పథకాల సమస్యలపై నిలదీసిన సర్పంచులు



మాడుగులపల్లి, సెప్టెంబరు 17 (జనం సాక్షి): మాడుగులపల్లి మండల ప్రజా పరిషత్ (ఎంపీడీవో) కార్యాలయంలో గురువారం మండల ప్రత్యేక అధికారి శ్రీమతి పి. సాహితి అధ్యక్షతన మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఏ. సత్యం, ఎంపీడీవో జి. వంశీధర్, తహసీల్దార్ ఎస్. సరోజ పావని హాజరైన ఈ సమావేశంలో మండలంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై శాఖల వారీగా సమీక్షించారు అయితే సమావేశం అధికారుల తీరుపై సర్పంచుల నిరసనలు, సర్పంచ్ భర్త పెత్తనంతో తీవ్ర చర్చనీయాంశమైంది





**సమావేశంలో సర్పంచ్ భర్త ఆధిపత్యం**

సమావేశంలో ఓ గ్రామానికి భార్య సర్పంచ్‌గా ఉన్నప్పటికీ, ఆమె భర్త ముందస్తు వరుసలో కూర్చుని ఆధిపత్యం చెలాయించడం అధికారులను, ప్రజాప్రతినిధులను తీవ్ర కలవరానికి గురిచేసింది అధికారిక సమావేశంలో అనధికార వ్యక్తి ముందు వరుసలో కూర్చున్నా ఏ అధికారి కూడా ప్రశ్నించక పోవడం గమనార్హం సమావేశం పూర్తయ్యేంత వరకు ఆయనే ముందు కూర్చుని భార్యతో గ్రామానికి సంబంధించిన పలు సమస్యలపై మాట్లాడించారు

**సంక్షేమ పథకాల్లో అక్రమాలు**

శీత్య తండా సర్పంచ్ సమావేశంలో మాట్లాడుతూ, తమ గ్రామంలో వితంతు పెన్షన్ పొందుతున్న ఒక మహిళకు కళ్యాణలక్ష్మి పథకం కూడా మంజూరైందని, అధికారులు క్షేత్రస్థాయిలో ఏ విధంగా పరిశీలించి పనిచేస్తున్నారో అర్థం కావడం లేదని నిలదీశారు దీనిపై స్పందించిన అధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు

**విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం**

చర్లగూడెం సర్పంచ్ జలంధర్ మాట్లాడుతూ, తమ గ్రామంలో విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉన్నప్పటికీ అధికారులు అస్సలు పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు మాచనపల్లి సర్పంచ్ నాగిరెడ్డి మాట్లాడుతూ, విద్యుత్ సరఫరా సరిగ్గా లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని, పలుమార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇసుక బాయ్ గూడెం సర్పంచి కల్లూరు అనిత మాట్లాడుతూ మా గ్రామ పంచాయతీకి కరెంట్ బిల్లులు ఎక్కువ వస్తున్న ది అని పలుమార్లు చెప్పిన పట్టించు కోవడం లేదు కరెంటు అధికారులని తమ సమావేశంలో తెలిపారు అనంతరం ఈ జోక్యం చేసుకొని అధికారులు సమస్య పరిష్కరిస్తామని చెప్పారు ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## హాలియాలో ఘనంగా విశ్వకర్మ జయంతి

### హాలియా పురవీధుల్లో బైకు ర్యాలీ



హాలియా, జనం సాక్షి సెప్టెంబర్ 17: విశ్వకర్మ జయంతి మహా యజ్ఞం సందర్భంగా హాలియా విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయంలో జండా ఆవిష్కరణ మరియు విశ్వకర్మ మహా యజ్ఞం ఘనంగా నిర్వహించబడింది. అంతకు హాలియా బైకు ర్యాలీ నిర్వహించి దేవాలయ నందు జండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో కార్పెంటర్ యూనియన్ అధ్యక్షుడు కాతోజు ఎల్లయ్య చారి, దేవాలయ చైర్మన్ చెన్నోజు మోహనా చారి, గోల్డ్ షాప్ యూనియన్ అధ్యక్షుడు కటకం మురలాచారి, గౌరవ అధ్యక్షులు కటకం శంభాయ చారి, గంటి సాగరా చారి, శ్రీనివాసచారి, కంచోదు కృష్ణమాచారి మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.అనంతరం విశ్వబ్రాహ్మణులందరూ హాలియా పురవీధులలో బైకులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పోలోజు శంకరాచారి, పరిపూర్ణాచారి, ధౌదోజు యాదగిరి చారి, తారక బ్రహ్మచారి, బ్రహ్మచారి శ్రీనివాసచారి, ద్రోణాచారి, లక్ష్మణాచారి, అంజయ్య చారి, శివచారి, కోటయ్య చారి, నరేష్ చారి, సత్యనారాయణ చారి, వెంకటాచారి, శంకరా చారి, శ్రీనివాసచారి, గోవిందయ్య చారి, యుగంధర్ చారి, ధర్మచారి, గణేష్ చారి, కృష్ణ చారి, ఆంజనేయ చారి, నాగ చారి, కొండల చారి, బ్రహ్మచారి, రాజశేఖర్ చారి, మహేంద్ర చారి, లక్ష్మయ్య చారి, గొట్టిముక్కల నరసింహచార్యులు, రాంబాబు చారి, మల్లయ్య చారి, రాజేష్ చారి, సాయి చారి, ప్రేమ్ కుమార్, నిఖిల్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం, నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



రామన్నపేట, సెప్టెంబర్ 17 (జనంసాక్షి): తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నకిరేకంటి మొగులయ్య రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు కట్ట యాదయ్య బిజెపి సీనియర్ నాయకులు దోగుపర్తి సుభాష్, జెల్లు లక్ష్మీనారాయణ, మన్యం పద్మా రెడ్డి, రాపోలు స్వామి, శానగొండ భిక్షమాచారి, భాస్కర చారి, సురవి హరిబాబు, జనరల్ సెక్రటరీ జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్ చారి ఉపాధ్యక్షులు కంభంపాటి శివరంజన్, బట్టి రమేష్ కార్యదర్శులు గన్నెబోయిన మధు, బతుక నరేష్, రేపాక లింగస్వామి, ఏనూతుల సురేష్, మచ్చ మహేష్, బాతుక సైదులు, తిరుమలేష్, పెండెం శ్రీను, ఘూట్కా శ్రీను, భువనగిరి వెంకటేష్, పోతుగని ప్రకాష్, కైరంకొండ సంతోష్, సురివి శేఖర్, బండమిది సుధాకర్, గురుకు సైదులు, గాదె మల్లయ్య, గాదె సైదులు, ఎర్రబోయిన వెంకటేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## దేశ కీర్తి ప్రతిష్టలను పెంచిన గొప్ప నాయకుడు ప్రధాని మోడీ

### ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు



సూర్యాపేట (జనంసాక్షి): దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ, ప్రపంచ దేశాల ముందు భారతదేశ కీర్తి ప్రతిష్టలను పెంచిన గొప్ప నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అని బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు కొనియాడారు.గురువారం సూర్యాపేట నియోజకవర్గ బీజేపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ సంక్షేమమే శ్వాసగా, దేశ రక్షణే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్న నిరుపమాన నాయకుడు నరేంద్ర మోదీ అని అన్నారు.మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత దశాబ్ద కాలంలో సాధించిన ప్రగతి, అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గవని ప్రశంసించారు.ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన ప్రతి పథకం పేదవారికి లబ్ధి చేకూర్చేలా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లమల్ల నరసింహ, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబిద్ ,పీఎం విశ్వకర్మ యోజన జిల్లా కన్వీనర్ సలిగంటి వీరేందర్, మండల అధ్యక్షులు అలుగుబెల్లి సైదిరెడ్డి , తాళ్లపల్లి మధు , మాధవరపు అనిల్ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు పేర్వాల లక్ష్మణ్ రావు ,జిల్లా నాయకులు బండపల్లి శ్రీనివాస్, యార్లగడ్డ రామారావు, ఎలుగూరి రామ్మూర్తి , సిరిపంగి ప్రసాద్ , రాపోలు ఉపేందర్ ,బూర లక్ష్మణ్ గౌడ్, ఎదుల గోపి యాదవ్ , బొల్లం సాంబశివరావు , శీలం శ్రీనివాస్, ధరావత్ లక్ష్మణ్, వలపట్ల మహేష్, మహిళా నాయకురాలు గుండు కల్పన, వీరవెల్లి ఉమా, బొల్లం నాగమణి,మండలాల నాయకులు మొండికత్తి శివాజీ , తండ అంజయ్య , గన్నోజు భరత్ ,మోదాల శ్రీనివాస్ , మామిడి వెంకన్న, ఆరూరి సురేష్, పచ్చిపాల సైదులు, లునావత్ రవీందర్, సంగు కరుణాకర్, కడారి రాజేందర్ రెడ్డి , పోల వెంకటేశ్వర్లు, శశిధర్ నాయుడు, నర్సింగ్ నరేష్,మోర్చాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రాబోయే రోజుల్లో పేద రైతుల హక్కుల కోసం పోరాడాలి

- రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు

- జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు దేవరం వెంకటరెడ్డి

మునగాల, సెప్టెంబర్ 17(జనంసాక్షి): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య, ఉప్పుల రామయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు దేవరం వెంకటరెడ్డిలు మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నిజాం ప్రభుత్వాన్ని జమిందారు జాకీర్దారుని గడగడలాడించిన మహత్తర చరిత్ర కలిగిన వీరోచిత పోరాటం అని కొనియాడారు. ఈ స్ఫూర్తితో రాబోయే రోజుల్లో పేద ప్రజల పక్షాన, రైతుల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దేవరం శ్రీనివాస్ రెడ్డి, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్, నాయకులు దేవరం శ్యాంసుందర్ రెడ్డి, లంజపల్లి వెంకయ్య, నెమ్మది ముత్తయ్య, వట్టెపు సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

### అధికారులకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశం



జనంసాక్షి, మిర్యాలగూడ మండలంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు సక్రమంగా అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.వేములపల్లి మండల కార్యాలయంలో గురువారం నిర్వహించిన అభివృద్ధి, సామర్థ్య వృద్ధి కార్యక్రమాల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గ్రామాల వారీగా అభివృద్ధి పనుల పురోగతిని తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలపై ఐక్య పోరాటాలు అవసరం మోదీ సర్కారు విధానాలపై విజూ కృష్ణన్ విమర్శలు



**చింతలపాలెం(జనంసాక్షి)**

36వ రైతు సంఘం వారోత్సవాల్లో భాగంగా చింతలపాలెం మండల కేంద్రంలో రైతులు ర్యాలీ నిర్వహించారు 36 మంది రైతులు పంచకట్టు ధరించి, 33 ట్రాక్టర్లు,మూడు ఎడ్లబండ్లతో ర్యాలీలో పాల్గొన్నారు.అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్)జాతీయ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ కు ఘన స్వాగతం పలుకుతూ ర్యాలీగా గ్రామంలోని రైతాంగ పోరాటంలో ప్రాణాలు అర్పించిన రైతుల స్తూపం వద్దకు చేరుకున్నారు.అక్కడ పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విజూ కృష్ణన్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అనుసరిస్తున్న విధానాలపై విమర్శలు చేశారు.ఈ విధానాల వల్ల రైతులపై పెట్టుబడి భారం పెరిగిందని ఆయన ఆరోపించా రు.ఎరువులు,విత్తనాలు,డీజిల్ తదితర వ్యవసాయ పెట్టుబడుల ధరలు పెరిగాయని పేర్కొన్నారు.పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధ హామీ కల్పించాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు అ2 + 50 శాతం ఫార్ములాను అమలు చేయాలని విజూ కృష్ణన్ డిమాండ్ చేశారు.రైతుల రుణ భారం, భూముల పరిరక్షణ, ఉచిత విద్యుత్, గిట్టుబాటు ధర వంటి అంశాలపై రైతులను సమీకరించి ఐక్య పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.గతంలో ఉపసంహరించు కున్న మూడు వ్యవసాయ చట్టాల్లోని విధానాలను ఇతర మార్గాల్లో అమలు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన నిర్ణయాల్లో కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రైతు,కార్మిక సంఘాలతో కలిసి దేశవ్యాప్త ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను అప్పటి సామాజిక,ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో చూడాలని వక్తలు పేర్కొన్నారు. మల్లారెడ్డిగూడెం ప్రాంతంలో రైతాంగ పోరాటంలో ప్రాణాలు అర్పించిన వాళ్ల త్యాగాలను ఈ సందర్భంగా గుర్తుచేశా రు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్,మాజీ ఎమ్మెల్యే, కిసాన్ సభ ఆల్ ఇండియా నాయకులు జూలకంటి రంగారెడ్డి,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్ష,కార్యదర్శులు పోతినేని సుదర్శన్‌రావు,తీగల సాగర్, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లు నాగార్జునరెడ్డి, రైతు సంఘం రాష్ట్ర నాయకుడు పల్లె వెంకటరెడ్డి,కార్మిక కర్షక వ్యవసాయ సంఘం నాయకులు ఒట్టేప సైదులు, కందుల సుందరమౌలేష్ రెడ్డి, కందగట్ల అనంతప్రకాశ్,శిలం శ్రీను,కరమగొండ్ల నగేష్,తుగ్గి బ్రహ్మం,ఎస్కే మబూల్, రుక్యా,పాండు నాయక్,మల్లు వెంకటేశ్వరరావు తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



## నిబద్ధత గల నాయకుడు పెండెం బిక్షం

**గరిడేపల్లి, సెప్టెంబర్ 17 (జనం సాక్షి):**

అప్పన్నపేట గ్రామానికి చెందిన సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు పెండెం బిక్షం (96) అనారోగ్యంతో మృతి చెందారు.బిక్షం పార్థివ దేహంపై మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ కామ్రేడ్ బిక్షం ఎన్ని కష్టాలు వచ్చిన ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా తుది వరకు ఎర్రజెండాలోనే ఉండి ఎర్రజెండా ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని నమ్మిన నిబద్ధత గల నాయకుడని కొనియాడారు. ఆయన లాంటి నాయకులు వారి సిద్ధాంతాలు రాబోయే తరానికి ఆదర్శమన్నారు.అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఎస్.కె. యాకూబ్, తుమ్మల సైదయ్య, నాగులు, నాగయ్య, బత్తిని బిక్షం, వెంకటప్పయ్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల హక్కులకు బాటలు వేసిన కేసీఆర్

### దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**

తెలంగాణలో గిరిజనుల అభ్యున్నతి, ఆత్మగౌరవం, విద్యా ఉద్యోగ అవకాశాల కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు చారిత్రాత్మకమైనవని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారం కొండమల్లేపల్లి మండలం గౌరీకుంట తండాలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల జనాభా దామాషా ప్రకారం ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచుతూ కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం గిరిజనుల హక్కులకు బలమైన పునాది వేసిందన్నారు. తెలంగాణ ప్రభుత్వ అధికారిక 2023లో కూడా రాష్ట్రంలో ఎస్టీ రిజర్వేషన్లు 6 శాతం నుంచి 10 శాతంకి పెంచినట్లు పేర్కొంది. కేసీఆర్ పాలనలో గిరిజనుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. గిరిజన ఆత్మగౌరవానికి ప్రతీకలు సంత్ సేవాలాల్ బంజారా భవన్, కుమ్రం భీం ఆదివాసీ భవన్ వంటి నిర్మాణాలతో గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రాధాన్యత ఇచ్చారు.విదేశీ విద్యకు ఆర్థిక ప్రోత్సాహం ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే ఎస్టీ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాలను అమలు చేశారు అని ఆయన అన్నారు. గిరిజనుల భూమి, విద్య, ఉపాధి, ఆత్మగౌరవం, స్వపరిపాలన వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చిన కేసీఆర్ పాలనను గిరిజన సమాజం గుర్తు చేసుకుంటోందని రవీంద్ర కుమార్ అన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం గతంలో తీసుకున్న నిర్ణయాలను కొనసాగిస్తూ, వారి హక్కులు మరియు అభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. పోడు భూములు విద్య ఉపాధి ఆత్మగౌరవం గిరిజనుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని రమావత్ రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు. వారివెంట మండల పార్టీ అధ్యక్షులు రామావత్ దస్రు నాయక్, సర్పంచ్ రామావత్ దీప్లాల్, రామావత్ తులసిరామ్ నాయక్, అభిషేక్ నాయక్, రమేష్ నాయక్, బోడ అశోక్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## తండాల అభివృద్ధికి కేసీఆర్ కృషి: బీఆర్ఎస్ శ్రేణులు

### తేనెపల్లి, గాసిరం తండాలలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**గుర్రంపోడు: సెప్టెంబర్ 17 (జనంసాక్షి)**

నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలంలోని తేనెపల్లి, గాసిరం తండాలలో బీఆర్ఎస్ శ్రేణులు, గిరిజన తండా వాసులు కేసీఆర్ కృతజ్ఞతా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఆదేశానుసారం గిరిజనులు పెద్ద ఎత్తున తరలివచ్చి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తండావాసులు మాట్లాడుతూగిరిజన తండాలను ప్రత్యేక పంచాయతీలుగా మార్చి, తమకు స్వపరిపాలన హక్కు కల్పించినందుకు కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కేసీఆర్ హయాంలో జరిగిన సంక్షేమం ప్రతి తండాకు అందిందని కొనియాడారు. భవిష్యత్తులో నోముల భగత్ నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తేనెపల్లి తండా మాజీ సర్పంచ్ వడిత్య నాగరాజు, మాజీ మండల అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు, మాజీ వైస్ ఎంపీపీ వజ్జా ధనుంజయ,సర్పంచులు, చెవ్వ రమేష్, జక్కల భాస్కర్, అందుగుల శీను, గసిరాం తండా టిఆర్ఎస్ నాయకులు చిరంజీవి, లక్ష్మీదేవి గూడెం ఉపసర్పంచ్ నాగులవంచ నాగేశ్వరరావు, కూనూరు సైదిరెడ్డి, కట్టవారిగూడెం ఉపసర్పంచ్ వెంకన్న, పావన గుండ్ల వెంకన్న, కామల్ల రాములు, పోలేపల్లి యాదయ్య, సామల బుజ్జయ్య, సిరాజ్, కుందారపు యాదగిరి, భూషాలు,సర్పంచ్ మండల స్థానిక బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అగ్రహారంలో వినాయక పూజల్లో పాల్గొన్న పిల్లుట్ల రఘు

**గరిడేపల్లి, సెప్టెంబర్ 17 (జనం సాక్షి):**



గరిడేపల్లి మండల పరిధిలోని అగ్రహారం గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద జరిగిన ప్రత్యేక పూజల్లో బీఆర్ఎస్ నాయకులు పిల్లుట్ల రఘు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.అనంతరం గ్రామంలోని కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద నెలకొన్న విద్యుత్ సమస్యపై స్థానికుల నుండి ఫిర్యాదు అందడంతో సంబంధిత విద్యుత్ ఏఈ కి ఫోన్ చేసి మాట్లాడి సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని రఘు తెలిపారు.

## గరిడేపల్లిలో ఘనంగా విశ్వకర్మ జయంతి



**గరిడేపల్లి, సెప్టెంబర్ 17 (జనం సాక్షి):**

జగద్గురు విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు గరిడేపల్లిలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు.ఆలయ కమిటీ చైర్మన్ ఉద్దోజు సూర్యనారాయణ చారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ వేడుకల్లో ఆలయ ప్రధాన కార్యదర్శి తల్లోజు లక్ష్మీనాచారి, కోశాధికారి నాగార్జున బ్రహ్మచారి, దేవులపల్లి వెంకటాచారి, సుంకరి నాగరాజు, పెద్దోజు శ్రీనివాస చారి, చిలకమర్రి లోకేంద్ర చారి, శ్రీపాది సత్యనారాయణ చారి, విశ్వబ్రాహ్మణ సోదర సోదరీమణులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలే బలం ప్రజా సమస్యలే ఎజెండా - జూలకంటి రంగారెడ్డి

**గరిడేపల్లి, సెప్టెంబర్ 17 (జనం సాక్షి):**

ప్రజల సమస్యలే తన ఎజెండాగా ప్రజలే బలం అని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి నాయకత్వంలో ప్రజా ఉద్యమాలకు కొత్త ఊపు వచ్చిందని నాయకులు పేర్కొన్నారు. గరిడేపల్లి మండల పరిధిలోని పొనుగోడు, వెలిదండ గ్రామాల్లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమి, భుక్తి, విముక్తి కోసం జరిగిన చారిత్రాత్మక పోరాటమని అన్నారు. ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు, యువత, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మాది వెంకటేశ్వర్లు, రాష్ట్ర రైతు సంఘం కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బ్రహ్మం, సీఐటీయూ జిల్లా నాయకులు శీను, మండల కార్యదర్శి ఎస్.కె. యాకూబ్, నగేష్, ప్రకాష్, శ్రీనివాస్, సైదులు, హుసేన్, తుమ్మల సైదయ్య, యానాల సోమయ్య, దోసపాటి బిక్షం, బొల్లిపల్లి శ్రీనివాస్, నందిపాటి మట్టయ్య, దోసపాటి సుధాకర్, సుశీల, మండవ సైదులు, మీసాల మట్టయ్య, రావిరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## విమోచన పోరాట యోధుల త్యాగాలు చిరస్మరణీయం : కొండ హరీష్ గౌడ్



హుజూర్‌నగర్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) : పట్టణ బీజేపీ కార్యాలయంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. గురువారంఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన పోరాటం చిరస్మరణీయమన్నారు. రజాకార్ల దమనకాండకు ఎదురొడ్డి ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడిన యోధుల త్యాగాలను నేటి తరం గుర్తుంచుకోవాలన్నారు. 1948 సెప్టెంబర్ 13 నుంచి 17 వరకు జరిగిన పరిణామాల్లో ఎందరో వీరులు అమరులయ్యారని, హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని, ఆపరేషన్ పోలో ద్వారా సెప్టెంబర్ 17న విలీనం సాధ్యమైందని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతలపూడి ఉమామహేశ్వరరావు, జిల్లా లీగల్ సెల్ నాయకులు పిడమర్తి చంద్రయ్య, జిల్లా నాయకులు సోమగాని ప్రదీప్, పట్టణ ప్రధాన కార్యదర్శులు గుండా గోపి, రాళ్లబండి రామారావు, కంటు నాగరాజు, పైడిమర్రి విజయ్, ఆకం శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



మునగాల, సెప్టెంబర్ 17(జనంసాక్షి): మండల కేంద్రంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో గురువారం విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ వ్యవస్థాపకులు ముత్యాల సత్యనారాయణ చారి మాట్లాడుతూ.. సృష్టికర్త, విశ్వానికి నిర్మాణకర్త అయిన విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని, ఆయన చూపిన మార్గంలో నడుచుకోవాలని అన్నారు. విశ్వకర్మ జయంతిని ప్రతి ఏటా ఘనంగా జరుపుకుంటామని తెలిపారు. అనంతరం విశ్వకర్మ భగవానుడి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు ఇనుగుర్తి వీరాచారి,దేవాలయ పురోహితుడు బాణాల లక్ష్మణాచార్యులు ,వేలది వెంకటప్ప చారి, కాశి నాగార్జున చారి, బంగారపు శ్రీనివాస్, నాగార్జునపు బ్రహ్మాచారి, ముత్యాల శివ, ముత్యాల వెంకటేశ్వర్లు, సొల్లేటి వెంకటేశ్వర్లు, నాగమణి, ముత్యాల మంగమ్మ, సంధ్య, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

సూర్యాపేట(జనంసాక్షి): అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని మున్సిపల్ కౌన్సిలర్లు బత్తుల ఝాన్సీ రమేష్, గాలి సాయికిరణ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 43వ వార్డ్ నెహ్రూ నగర్ లో కౌన్సిలర్ బత్తుల ఝాన్సీ రమేష్ సౌజన్యంతో జరుగుతున్నగణేష్ నవరాత్రి ఉత్సవాల 38వ వార్షికోత్సవం సందర్భంగా నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద బత్తుల వెంకటరాజు రమణమ్మ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. గత 38 సంవత్సరాలుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ వినాయక చవితి వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు.ఆ గణనాథుని దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఉత్సవ కమిటీ వారికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దాతలు డాక్టర్ శ్రీరామ్ కుమార్ స్రవంతి, సుంకరి సందీప్ శ్రావణి,యాపాల వెంకటరెడ్డి అరవింద, మహమ్మద్ రఫీ, మట్టపల్లి లింగయ్య సత్యవతి, గుంజ రామకృష్ణ కోటేశ్వరి, శ్రీరామ్ భవాని,బత్తుల నాగరాజు, మెకానిక్ మస్తాన్, కుంచం దుర్గారావు,కరాటే సయ్యద్, మినయ్య, వేముల మోహన్, నక్కల రవి, పామిశెట్టి బాలయ్య, నిఖిల్,వెంకన్న, రఘు, శ్రీనివాస్, లింగయ్య, ప్రమీల,లావణ్య, విజయ, రమణి, రమణ, నిర్మల, రేణుక తదితరులు పాల్గొన్నారు.



## త్యాగధనుల స్ఫూర్తితో మరింత బలోపేతంగా ప్రజాపాలన

సూర్యాపేట (జనంసాక్షి): తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం రెడ్ హౌస్ లో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాలు, అనేక పోరాటాల స్ఫూర్తితో రాచరిక పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్‌లో విలీనమైన తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు.ఆ చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు.స్వేచ్ఛ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రజల గౌరవం, హక్కులు, సంక్షేమాన్ని కాపాడుతూ, ప్రజల భాగస్వామ్యంతో, పారదర్శకతతో, సమానత్వంతో కూడిన ప్రజా పాలనను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.త్యాగధనుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి గడపకు చేరేలా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అందరం కలిసికట్టుగా పనిచేసి తెలంగాణను మరింత ప్రగతిపథంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు కొండంత అండగా పిల్లుట్ల రఘు

**కష్టకాలంలో ముందుండే నాయకత్వం - కార్యకర్త కుటుంబానికి భరోసా**



గరిడేపల్లి, సెప్టెంబర్ 17 (జనం సాక్షి): కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని బీఆర్ఎస్ నాయకులు పిల్లుట్ల రఘు మరోసారి నిరూపించారు. గరిడేపల్లి మండల పరిధిలోని వెలిదండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కోదాటి సైదులు ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పిల్లుట్ల రఘు వెంటనే బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో రూ.35,000 ఆర్థిక సహాయాన్ని సైదులు కుటుంబానికి అందజేశారు. మాటలకే పరిమితం కాకుండా ఆపదలో ఉన్న కార్యకర్త కుటుంబానికి ప్రత్యక్షంగా సహాయం అందించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణ, కోనాయిగూడెం సర్పంచ్ సైదులు, శంబిరెడ్డి వేణు యాదవ్, నల్లపాటి భాస్కర్, వెంకటరెడ్డి, దేవర బాలకృష్ణ, గడ్డం అనీల్, కొంపెల్లి సోమయ్య, కామర్ల రవి, గుంటి వెంకటేశ్వర్లు, దేవర శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో

## సత్తా చాటిన మహిళా డప్పు బృందం

గరిడేపల్లి, సెప్టెంబర్ 17 (జనం సాక్షి): తెలంగాణ రాష్ట్ర 79వ విమోచన దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన అధికారిక వేడుకల్లో హుజూర్ నగర్ నియోజకవర్గానికి చెందిన సతీష్ మ్యూజిక్ అకాడమీ మహిళా డప్పు బృందం అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది.హుజూర్ నగర్ కు చెందిన ప్రముఖ డప్పు కళాకారుడు సతీష్ మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ అమరవరపు సతీష్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అప్పన్నపేట, పొనుగోడు, హనుమంతులగూడెం, పరెడ్డిగూడెం, దిర్సించర్ల, శ్రీనివాసపురం, గానుగబండ, కల్మల్ చెరువు గ్రామాలకు చెందిన 50 మంది మహిళా కళాకారులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.మూడు రోజుల పాటు కఠోర సాధన చేసి గురువారం రోజు జరిగిన ప్రధాన వేడుకల్లో కళ్లు చెదిరే విన్యాసాలతో లయబద్ధమైన డప్పు చప్పుళ్లతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. వీరి ప్రదర్శనకు అతిథుల నుండి విశేష ప్రశంసలు లభించాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, తెలంగాణ గవర్నర్, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, ఎంపీ ఈటల రాజేందర్ తదితర ప్రముఖులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.జాతీయ స్థాయి వేదికపై తమ ప్రతిభను చాటే అవకాశం కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి, తమను ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ కళాకారులు కృతజ్ఞతలు తెలిపారు.



## తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ గా సాముల రామ్ రెడ్డి ప్రమాణ స్వీకారం

**శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు**

హుజూర్ నగర్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) : ఇటీవలే తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలలో ఘన విజయం సాధించిన సీనియర్ న్యాయవాది సాముల రామిరెడ్డి గురువారం హైదరాబాదులోని హైకోర్టు ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించి ప్రమాణ స్వీకారం చేశారు. బాధ్యతల స్వీకరణ సందర్భంగా సాముల రాంరెడ్డి, మిత్రులు ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్, ఆర్ టి సి బి కే యు యూనియన్ అధ్యక్షులు కొమురెల్లి రాజిరెడ్డి, హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నారపరాజు శ్రీనివాసరావు లు హాజరై శాలువాలతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు

గరిడేపల్లి, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో హుజూర్ నగర్ నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గరిడేపల్లిలో నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ పానుగోతు చత్రు నాయక్ తెలిపారు.సెప్టెంబర్ 18న మొదటి రోజు అండర్-14, అండర్-17 బాలికలకు, 19న రెండవ రోజు అండర్-14, అండర్-17 బాలురకు పోటీలు జరుగుతాయన్నారు. ఉదయం 9 గంటల నుండి జడ్.పి.హెచ్.ఎస్ గరిడేపల్లి మైదానంలో పోటీలు ప్రారంభమవుతాయి. పోటీలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు, క్రీడా మైదానాన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ పాఠశాలల క్రీడా కారులు, పీడీలు, పీఈటీలు, క్రీడాభిమానులు అధిక సంఖ్యలో హాజరై పోటీలను విజయవంతం చేయాలని కోరారు.

